# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సింహాచలంలో భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలే


అనంతపురము | సంపుటి:02 | సంచిక:226 | శుక్రవారం | మే 02, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# దేవుడితో చెలగాటమేల...

-సొమ్ము భక్తులది...
సోకు అధికారులది...
-దేవుడంటే భయం లేదు...
భక్తులంటే భలే చులకన...
-ఆలయాల్లో కూడా రాజకీయాలే...
-అంతా నిర్లక్ష్యం... ఆపై అన్ని కుంటి సాకులు...
-తప్పులు చేస్తే ప్రకృతి ప్రకోపించదా..
-వీరి పాపాలకు పోయేది
ఎవరి ప్రాణాలో కదా...
-అందుకే గా సనాతనం
సన్నగిల్లుతోంది...





-హిందూత్వంమంటే బలహీన మవుతుంటే...
-అవినీతి కోసం అర్రులు చాచుతూ...
-అప్పనంగా దోచుకోవడానికి అలయాలే వేదికలు అవుతుంటే..
-నాడు వెంకన్న...నేడు అప్పన్న సన్నిధిలో..
-అధికారుల నిర్లక్ష్యంగా ఇంకెంతమంది అశువులు బాపాలో...
-అహో బ్రహ్మ ఏమిటీ ఖర్మ...

(రామమోహన్ రెడ్డి)

సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న అవినీతి, అడ్డగోలు తనం ,అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఆధ్యాత్మికతతో అలరిం చాల్సిన ఆలయాల్లో అపశృతిలు చోటు చేసుకుని అమాయక భక్తుల ప్రాణాలు అర్ధాంతరంగా ఆవిరై పోతున్నాయి. సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన వారే తమ సంచులు నింపుకోవడానికి స్వామి అమ్మవార్లను కూడా వదలని వైచిత్రి ఈ రాష్ట్రంలో ఉండటం హిందువులు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి.

పవిత్ర మైన ఆలయాలను కూడా రాజకీయ వేడికలుగా చేసుకుని తమ స్వార్థం కుటిల బుద్ధితో ఆచారాలను కూడా ప్రక్కన పెట్టి అపవిత్రమైన భావాలతో ఉంటూ అనేక మంది భక్తుల జీవితాలతో ఆడుకుంటున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను ఆ భగవంతుడు కూడా ఏమి చేయలేని పరిస్థితి కి వచ్చారని చెప్పాలి. నాడు కలియుగ దేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల భక్తులు అసువులు బాసారు.నేడు సింహాచలం అప్పన్న సన్నిధిలో కేవలం అధికారుల నిర్లక్ష్యంగా ఏడుగురు భక్తుల ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. అభివృద్ధి పేరుతో ఆర్భాటం ఈ ఆర్భాటం వెనుక అడ్డగోలు గా దోచుకుని దాచుకుందామన్న అనాలోచిత నిర్ణయం తో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన అప్పన్న చందనోత్సవం అపవిత్రం చేశారు. ఏడాది ఒకసారి జరిగే ఈ మహా కార్యక్రమం కూడా సక్రమంగా చేయలేకపోవడం అత్యంత బాధాకరం. ప్రకృతి వైపరీత్యం అనేది మనము చేసే పాప పుణ్యాలను బట్టి ఉంటుందనే లోకొత్తర ధర్మం తెలియదా అంటే తెలుసు. అయిన అంతులేని నిర్లక్ష్యం.. పోయేది ఎవరి ప్రాణలో కదా అన్న అలసత్వం లాంటిదే ఇక్కడ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

మిగతా 2లో



త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

## ఆరాధన గురుపూజ మహోత్సవాలు

ప్రజాభుమి ప్రతినిధి, బ్రహ్మంగారి మఠం

త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఈ నెల నలుగోవ తేదీ నుండి తొమ్మిదోవ తేదీ వరకు బ్రహ్మంగారి మఠం నందు అత్యంత వైభవంగా నిర్వహించుచున్న సందర్భంగా స్వామి వారి ఉత్సవాలకు రావాలని కడప జిల్లా సర్వతోన్నాధికారి చెరుకూరి శ్రీధర్ ను మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆహ్వానించిన అనంతరం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గురువారం కలెక్టర్ ఛాంబర్ ఆవిష్కరించడం జరిగింది.

# పరిశ్రమల ఏర్పాటు ఆలోచనతో రండి

-మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుంది
-ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
-175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
-ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
-భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
-గత పాలకుల నిర్వాకంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి



-మొదటిసారి కేంద్రం కుల గణన చేపడుతోంది
-సీఎం చంద్రబాబు నాయుడు
-ఆత్మకూరు నియోజక వర్గం నెల్లూరుపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి
-నారంపేటతో పాటు మరో 10 MSME పార్కులు వర్చువల్ గా ప్రారంభంత్వరలో దగదర్తి విమానాశ్రయం పనులు చేపడతామని సీఎం వెల్లడి

ప్రజాభుమి ప్రతినిధి, నెల్లూరు జిల్లా, ఆత్మకూరు

ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం తెలిపారు. మే డే సందర్భంగా నెల్లూరు జిల్లా నారంపేటతో పాటు మరో 10 చోట్ల MSME పార్కులు ముఖ్యమంత్రి ప్రారంభించారు

మిగతా 2లో



# రాష్ట్రమంతా దోచుకో.. పంచుకో.. తినుకో..



-కూటమి పాలనలో విచ్చల విడిగా స్కాములు
-ఇసుక, మట్టి, మద్యం ప్రతీదీ మాఫియా
-యథేచ్ఛగా ఏరులై పారుతున్న మద్యం
-ఏ ఊరులో చూసినా గుడి, బడి, వీధి చివరా బెల్టు షాపులే
-ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు దోపిడీ
-అడ్డగోలుగా భూములు దోపిడీ రాష్ట్రం రాక్షస పాలనలో ఉంది
-దుర్మార్గమైన పాలన చూస్తున్నాం
-రెడ్ బుక్ పాలన నడుస్తోంది
-స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశంలో వైయస్ జగన్

ప్రజాభుమి ప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రమంతా దోచుకో.. పంచుకో.. తినుకో.. నడుస్తుందని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. విచ్చలవిడి స్కాంలు జరుగుతున్నాయని, మన హయాంలో ఇసుకలో ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం ఇసుక మాఫియా, మట్టి, మద్యం మాఫియా నడుస్తోందని విమర్శించారు. మన హయాంలో మద్యం అమ్మకాలు తగ్గించడానికి మనం చర్యలు తీసుకుంటే.. ఇవాళ ఏ గ్రామంలో చూసినా గుడి చివర, బడి చివర, వీధి చివర ఎక్కడ చూసినా బెల్టు షాపులే. ప్రతి బెల్టు షాపులోనూ ఎమ్మార్పీ కంటే రూ.20– రూ.30 ఎక్కువకే అమ్ముతున్నారు. అడిగితే ఊర్లోకి తెచ్చి అమ్ముతున్నామంటున్నారని ధ్వజమెత్తారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## దేవుడితో చెలగాటమేల...

మొదటిపేజీ తరువాయి

ఓ వైపు వాతావరణ మార్పు ,ఆ శాఖ సూచన ప్రకారం అక్కడక్కడ అకాల వర్షాలు పడుతున్నా కూడా అంత తొందరగా ఆ నిర్మాణం చేపట్టకపోతే అప్పన్న అలిగి అక్కడి నుండి వెళ్లిపోతారని ఎవరైనా చెప్పారా ఏమిటీ ఈ అవినీతి అధికారులు.ఏ సొమ్ము తో జీతాల రూపంలో లక్షలు తీసుకుంటూ కూడా అది చాలదని అవినీతి సొమ్ముకు కూడా ఆశపడి ఆ సొమ్ము చెల్లించే భక్తులకే రక్షణ లేకుండా చేస్తున్న తీరు చూస్తే ఈ అధికారులను ఏమి చేసినా పాపం కాదేమో అన్న భావన భక్తుల హృదయాల నుండి వెల్లడి అవుతుంది.సంఘటన జరిగిన తరువాత ఏ విచారణ చేసిన అది తాత్కాలికమే తప్ప అవినీతి, అలసత్వం బాధ్యత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి కఠిన శిక్షలు వేసే చట్టాలు రానంత వరకు ఎక్కడైన ఏదయినా జరిగే ప్రమాదం లేక పోలేదన్న భావన వ్యక్తంచేస్తున్నారు భక్త జనం.

## పరిశ్రమల ఏర్పాటు ఆలోచనతో రండి

మొదటిపేజీ తరువాయి

. అంతకుముందు ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఇంటికో ఎంట్రపెన్యూర్‌ని తయారు చేస్తాంనారంపేటలో ఒక మంచి కార్యక్రకమానికి శ్రీకారం చుట్టాం. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఎవరైనా సరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ మేమే కల్పిస్తాం. ఆనాడు తెలుగువారికి ఒక మహా నగరం ఉండాలి, సంపద రావాలని హైదరాబాద్ ను అభివృద్ధి చేశాం. ఇపుడు అమరావతిని నిర్మిస్తున్నాం. ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో ముఖ్యం. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్‌ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నియోజకవర్గానికో MSME పార్కుతో మొత్తం రూ.2,000 కోట్లకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయి. 2027–28 ఆర్థిక సంవత్సరానికి 15,000 MSME యూనిట్లు నెలకొల్పేలా చూడటం ద్వారా 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాము. రైతులూ పారిశ్రామికవేత్తలు కావొచ్చు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎమ్మెల్యేలు వారి నియోజక వర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలి. రైతులూ పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ ఎంఈ పార్కులు పెట్టవచ్చు. అందుకు అవసరమైన అనుమతులు ఇస్తాం. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్‌ఎంఈ , వంద ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలి. కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకుంటాంమన దేశంలో 85 శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారు. అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కేంద్రం నరేగా ద్వారా పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు నేను స్వయంగా చూశాను. మండుటెండలో ఇనుప రాడ్లతో వారు పనిచేస్తారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికుల్లో 56 శాతం మహిళలే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం జెండాలో కార్మికుల కోసం చక్రం పెట్టారు. ఇలా చేసిన ఏకైన రాజకీయ పార్టీ టీడీపీనే. గత పాలకుల నిర్లక్ష్యంతో కార్మికులు రోడ్డున పడ్డారుగత పాలకుల నిర్లక్ష్యం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్ లో తరలించారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలి. భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది.

భవిష్యత్ లో ఆదాయం వస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేస్తే సెల్లార్లకు అనుమతిచ్చాం. లే అవుట్ల రహదారుల కోసం 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించాం. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు గుంటూరు, శ్రీ సిటీలో 100 పడకలు, కర్నూలులో 30 పడకల ఆస్పత్రులు కడుతున్నాము. పింఛన్ తో పేదల జీవితాల్లో వెలుగులుమన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. ప్రతి రెండున్నర కుటుంబాల్లో ఒకరికి పింఛను ఇస్తున్నాం. కొందరి ఆదాయం కంటే పింఛనే ఎక్కువగా ఉంటోంది. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్లను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. జూన్ 1 నాటికి వెరిఫికేషన్ పూర్తి చేసి వితంతు పింఛన్లు అందిస్తాం. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిఅమరావతి నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాజధాని మనకు అవసరం, అందులో మేము భాగస్వాములు అవుతామని రైతులు అన్నారు. మేమిచ్చిన భూమి అభివృద్ధి చేసి అందులో కొంత తిరిగి ఇవ్వాలని రైతులు అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అమరావతి నిర్మాణం చేస్తూ ప్రజలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశానిదే . అమరావతిలో కాలేజీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. నేను ఏ ప్రాజెక్టు చేపట్టినా ఏ రైతుకు అన్యాయం జరగనివ్వలేదు. అభివృద్ధి సహించలేని వారి విమర్శలు నేను పట్టించుకోను. పోర్టు, ఎయిర్ పోర్టు , ఇండస్ట్రీ రావడం వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఉద్యోగాలు వస్తాయి. ఇన్నోవేషన్ హబ్ గా అమరావతిత్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ఆనాడు నేను ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. మంచి ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ని ప్రోత్సహిస్తున్నాను. భవిష్యత్ ఏఐదే . దాన్ని ఉపయోగించుకుంటే జీవితాలు బాగుపడతాయి. ఉత్తరాంధ్రకు విశాఖ కేంద్రంగా గోదావరి జిల్లాలకు రాజమండ్రి కేంద్రంగా, గుంటూరు, కృష్ణా జిల్లాలకు విజయవాడ కేంద్రంగా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు తిరుపతి కేంద్రంగా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు అనంతపురం కేంద్రంగా రీజనల్ హబ్స్ పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారే ఉన్నత స్థితి లో ఉన్నారు. ఉద్యోగం చేయడం కాదు...ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి రావాలి. నెల్లూరు జిల్లా అభివృద్ధి బాధ్యత నాది నెల్లూరు జిల్లాలో తరతరాలుగా పేదరికంలోనే యానాదులు మగ్గుతున్నారు. వారిని ఆదుకుంటాం. సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తాం. శ్రీ సిటీ ఇక్కడే ఉంది. రూ. 5 వేల కోట్ల వ్యయంతో ఎల్ జీ వస్తోంది. 10 వేల ఉద్యోగాలు కల్పిస్తారు. సీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారుచేస్తాం. శ్రీశైలం నుంచి నీటిని ముందుగా సీమకు ఇచ్చింది ఎన్టీఆరే. సోమశిల , కందలేరుకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం. సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16,347 టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. జూన్ నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270 సేవలు అందిస్తున్నాం.

వాటిని 1000కి పెంచుతాం. బంగారు కుటుంబానికి ఎంపికైన జ్ఞానమ్మ మాట్లాడుతూ నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్లి మమ్మల్ని పోషిస్తున్నారు. కూలీకెళ్లని రోజున యాచించి పూట గడుపుకుంటాము. ఉండటానికి ఇల్లు లేదు. ఎవర్నైనా అప్పు అడిగితే మీకు ఏముందని తిరిగి అప్పు ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. నా పిల్లల్ని చదివించుకోవాలని నా కోరిక. నేను, నా భర్త చదువుకోలేదు.

మాకు ఇల్లు కట్టించండి. సీఎం: జ్ఞానమ్మ నలుగురు బిడ్డలను ఆస్తిగా భావించాలి. ఆ నలుగురిని చదివిస్తే భవిష్యత్తులో బాగా రానిస్తారు. జ్ఞానమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తాం. మౌలిక వసతులైన నీరు, విద్యుత్, గ్యాస్, మరుగుదొడ్డి ఏర్పాటు చేస్తాం. నలుగురి పిల్లలకు కలిపి మొత్తం రూ.4 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేస్తాం. మార్గదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూనా చిన్నతనంలో మా నాన్న చనిపోతే మా అమ్మ కూరగాయలు అమ్మి నన్ను చదివించారు. పేదింటి కష్టాలు ఎలా ఉంటాయో నేను ప్రత్యక్షంగా చూశాను. 2020 విజన్ ద్వారా చాలా మంది జీవితాలు మారాయి. మర్రిపాడులో సాహో ఫౌండేషన్ ద్వారా 190 మంది తల్లి, తండ్రి లేని పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాం. జ్ఞానమ్మ నలుగురు పిల్లలను చదివించే బాధ్యత నేను తీసుకుంటాను.

# రాష్ట్రమంతా దోచుకో.. పంచుకో.. తినుకో..

మొదటిపేజీ తరువాయి

గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా మార్కాపురం, శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీల్లో వైయస్‌ఆర్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశానికి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఎంపీపీ, ఎంపీటీసీలు, ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వైయస్.జగన్ ఏమన్నారంటే..:

రాష్ట్రంలో ఇవాళ పరిస్థితులు ఎలా ఉన్నాయన్న సంగతి నాకన్నా మీకే బాగా తెలుసు. మనం రాక్షస రాజ్యంలో ఉన్నాం. కలియుగంలో ఉన్నామని చెప్పడానికి ఈ రాష్ట్రంలో పాలన చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థం అవుతుంది. అంతటి దారుణమైన, దుర్మార్గమైన పాలన మనం చూస్తున్నాం. ఇలాంటి రెడ్ బుక్ పాలన, రాక్షస పాలన చేస్తున్న ఇలాంటి ప్రభుత్వంలో తెగువ చూపించి, నిబద్ధతతో నిలబడి, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తూ.. అయ్యా చంద్రబాబూ రాజకీయాలంటే నీ మాదరిగా చేయడం కాదు.. ఎంపీటీసీలమైనా, జడ్పీటీసీలమైనా మమ్నల్ని చూసి నేర్చుకో. విలువలు, విశ్వసనీయతకు అద్దం పట్టే రాజకీయమంటే ఇదీ అని చెప్పి, చంద్రబాబునాయుడుగారికి చూపించారు. ఈ సందర్భంగా మీరు గొప్ప తెగువ ప్రదర్శించారు. మీ అందరి తెగువకు, విలువలు, విశ్వసనీయత పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెబుతున్నాను మన రాజకీయాలకు, చంద్రబాబు రాజకీయాలకు మధ్య ఈ 12 నెలల పాలనలో చాలా తేడా కనిపిస్తోంది. ఇద్దరి మధ్య తేడా చాలా ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. మన రాజకీయ జీవితలో మన ప్రస్థానం అంతా ప్రజలు మనకు అధికారం ఇస్తేనే తీసుకున్నాం. ఏనాడూ దొడ్డిదారిన, వెన్నుపోట్లతోనూ మోసాలు చేసి ఏ రోజూ మనం రాజకీయాలు చేయలేదు. అదే చంద్రబాబు రాజకీయ ప్రస్థానం.. వెన్నుపోటుతో మొదలవుతుంది. సొంత కూతుర్ని ఇచ్చిన మామ ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడవడం దగ్గర నుంచి మొదలు పెడితే, ఆ తర్వాత అధికారం కోసం ప్రజలను ఆయన జీవితమంతా వెన్నుపోటు పొడుస్తూనే రాజకీయాలు సాగిస్తూ వచ్చారు. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి. చివరికి చిన్న, చిన్న హామీలైన ఉచిత బస్సు లాంటివి కూడా గాలికి ఎగిరిపోయాయి. మా కడప నుంచి విశాఖపట్నం వెళ్లి వద్దామనుకున్నాం. మా కర్నూలు నుంచి అమరావతికి పొద్దున్న పోయి సాయంత్రానికి చూసి వద్దామనకున్నామని ఆ ఉచిత బస్సు ఏమైందని అడుగుతున్నారు.

అన్నిటికన్నా దారుణమైన విషయం ఏమిటంటే.. చంద్రబాబు రాక మునుపు ప్రతి ఇంట్లో ప్రతి మహిళ, ప్రతి రైతన్న, చిన్న పిల్లాడికి నాలుగు వేళ్లు ఆనందంగా నోట్లోకి పోతుండేవి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి కంచాన్ని లాగేశాడు. మన ప్రభుత్వంలో అమలవుతున్న అన్ని పథకాలను రద్దు చేశాడు. ఆయన ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా మోసంగా మార్చేశాడు. కానీ ఎన్నికల ముందు జగన్ ఇచ్చినవి అన్నీ కొనసాగుతాయి. అంతే కాకుండా అధికంగా ఇస్తానని చెప్పాడు. చంద్రబాబు చెప్పిన మాటలు, ఆయన ఇచ్చిన బాండ్లు ప్రజలు ప్రతి ఇంట్లో పెట్టుకున్నారు. ఎవరైనా టీడీపీ కార్యకర్తలు వస్తే అడగాలని ఎదురుచూస్తున్నారు. ఏ తెలుగుదేశం కార్యకర్త కూడా ప్రజల ఆశీస్సులు కోరే పరిస్థితి లేదు. ఇదీ తెలుగుదేశం పార్టీ పరిస్థితి గ్రామాల్లో అన్యాయమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్కూళ్లలో నాడు–నేడు ఆగిపోయింది. గోరుముద్ద నాణ్యత లేకుండా పోయింది. ఇంగ్లిషు మీడియం పక్కకు పోయింది. మూడో తరగతి నుంచి అమలు చేసిన టోఫెల్ పీరియడ్ తీసేశారు. ఎనిమిదో తరగతికి వచ్చే సరికి ప్రతి పిల్లవాడికి ట్యాబులు ఇచ్చే స్కీం కూడా అటకెక్కించేశారు.

మన హయాంలో పిల్లలు ప్రభుత్వ బడులకు పోవాలంటే నో వేకెన్సీ బోర్డుల ఉన్న పరిస్థితి నుంచి.. ఇవాళ అమ్మో ప్రభుత్వ బడులకు వద్దు అన్ని స్థితికి తెచ్చేశారు. ఇంజనీరింగ్, డిగ్రీ చదువులు చదువుతున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలి. వాళ్లందరూ పేదరికం నుంచి బయటపడాలంటే వాళ్లకు విద్య ఇవ్వాలి. ప్రతి కుటుంబం నుంచి డాక్టరు, ఇంజనీర్ వంటి పెద్ద చదువులు చదివితేనే ఈ కుటుంబం పేదరికం నుంచి బయటపడుతుంది. అలాంటి గొప్ప పరిస్థితులు రావాలని విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో పూర్తి ఫీజులు కట్టిస్తూ.. లాడ్జింగ్ బోర్డింగ్ ఖర్చుల కోసం వారి చేతిలో డబ్బులు పెట్టేలా.. ప్రతి క్వార్టర్ ముగిసిన వెంటనే వారికి అందించాం. ఇవాళ ఆ పిల్లలు ఫీజులు కట్టలేక చదువులు మానేస్తున్నారు. చంద్రబాబు పుణ్యమాని విద్యాదీవెన, వసతి దీవెన గాలికెగిరిపోయింది. మరోవైపు ఆరోగ్యశ్రీ చూస్తే.. పేదవాడు గొప్పగా తలెత్తుకుని ఏ కార్పొరేట్ ఆసుపత్రికైనా వెళ్లి ఉచితంగా రూ.25 లక్షల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే పరిస్థితి మన హయాంలో ఉండేది. వైద్యం తర్వాత చిరునవ్వుతో ఇంటికి వచ్చినప్పుడు డాక్టర్లు విశ్రాంతి తీసుకోమని చెబితే.. నెలకు రూ.5 వేలు ఆరోగ్యఆసరా కింద వాళ్ల బ్యాంకు అకౌంట్లో వేసే పరిస్థితి ఉండేది. ఇప్పుడు 11 నెలల టీడీపీ పాలనలో ఆరోగ్యశ్రీ నాశనం అయింది. నెలకి రూ.300 కోట్లు చొప్పున ఏడాదికి దాదాపు రూ.3500 కోట్లు సుమారుగా బకాయిలు పెట్టారు. ఆరోగ్య ఆసరా లేదు. రూ.450 కోట్లు బకాయిలు ఇవ్వలేదు. పేదవాడు నెట్‌వర్క్ ఆసుపత్రులకు వైద్యం కోసం వస్తే మేం వైద్యం చేయబోమని బోర్డు తిప్పేశారు. పేదవాడికి ఆరోగ్యం బాగా లేకపోతే, అప్పులు పాలైతే తప్ప వైద్యం అందే పరిస్థితి లేదు.

మన ప్రభుత్వంలో రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇస్తూ.. ఆర్బీకేల ద్వారా దళారీ వ్యవస్థ లేకుండా.. రైతుల పంటలు సైతం మనమే కొనుగోలు చేసే కార్యక్రమం చేశాం. ఇవాళ చంద్రబాబు హయాంలో రైతుకు పెట్టుబడి సహాయంగా ఇస్తానన్న కార్యక్రమం మోసంగా మిగిలిపోయింది. మన హయాంలో ఉచితంగా పంటల బీమా ఉంటే.. ఇవాళ రైతులకు ఇన్సూరెన్స్ కట్టుకునే పరిస్థితి కూడా లేకుండా చేశాడు. ఆర్బీకేలు నీరుగారి పోయాయి.

ఇ– క్రాప్ కనబడకుండా పోయింది. రైతులకు ఏ పంటకూ గిట్టుబాటు ధర లేని పరిస్థితుల్లో ఉన్నారు. ధాన్యం, మిర్చి, పత్తి, కందులు, పెసలు, మినుములు, శెనగ, అరటి, పామాయిల్, చీనీ ఇలా ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేదు. ఇంత దారుణమైన పాలన చేస్తున్నారు. మరోవైపు విచ్చలవిడి స్కాంలు జరుగుతున్నాయి. మన హయాంలో ఇసుకలో ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయి.

ఏడాదికి రూ.750 కోట్లు వచ్చేవి. ఈ ప్రభుత్వంలో మన హయాంలో కన్నా అధిక రేట్లకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం లేదు. ఇసుక మాఫియా, మట్టి, మద్యం మాఫియా నడుస్తోంది. మన హయాంలో మద్యం అమ్మకాలు తగ్గించడానికి మనం చర్యలు తీసుకుంటే.. ఇవాళ ఏ గ్రామంలో చూసినా గుడి చివర, బడి చివర, వీధి చివర ఎక్కడ చూసినా బెల్టు షాపులే. ప్రతి బెల్టు షాపులోనూ ఎమ్మార్పీ కంటే రూ.20– రూ.30 ఎక్కువకే అమ్ముతున్నారు. అడిగితే ఊర్లోకి తెచ్చి అమ్ముతున్నామంటున్నారు. ఎక్కడ చూసినా మాఫియాలే. ఏ నియోజకవర్గంలో మైన్స్, ఫ్యాక్టరీ నడపాలన్నా ఎమ్మెల్యేకు అంతో ఇంతో ఇవ్వాలి. ఆయన ముఖ్యమంత్రికి ఇవ్వాలి రాష్ట్రమంతా దోచుకో పంచుకో తినుకో (డీపీటీ) నడుస్తోంది. చివరకి విశాఖపట్నం లాంటి పెద్ద నగరాల్లో ఏం చేస్తున్నారంటే.. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, రూపాయికి చంద్రబాబు హయాంలో తన బీనామీలకు మాత్రం మూడు వేల కోట్ల విలువైన భూములు మాత్రం ఇస్తారు. ఊరూ పేరు లేని ఉర్సా, లూలూ, లిల్లీలు ఈ కంపె నీలకు మరో రూ.1500 కోట్ల నుంచి రూ.2000 కోట్ల విలువైన భూములను కూడా ధారాదత్తం చేస్తున్నారు. ఊరూ పేరూ లేని లూలూ, లిల్లీ కంపెనీలకు ఈ మాదిరిగా ఇష్టానుసారంగా లంచాలు తీసుకుని నాకింత నీకింత అని పంచుకుంటున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసేస్తే అదే పనిగా వీళ్లు తీసుకొచ్చారు. రివర్స్ టెండరింగ్ మనం తెస్తే.. వీళ్లు రద్దు చేసారు. మనం తీసుకొచ్చిన జ్యూడీషియల్ ప్రివ్యూను రద్దు చేశారు. కాంట్రాక్టర్లు రింగ్ ఫామ్ అయి ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచి.. వాటితో టెండర్లు వేస్తున్నారు. వారికి చంద్రబాబు మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద 10 శాతం ఇచ్చి 8 శాతం తిరిగి వెనక్కి తీసుకుంటున్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది.

ఇంతటి దారుణమైన పాలన సాగిస్తున్నప్పుడు ఇలాంటి దుర్మార్గం ఎక్కువ రోజులు నిలబడదు. పైన దేవుడు చూస్తున్నాడు. ప్రజలు కూడా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు పుట్ బాల్ తన్నినట్లు తంతారు.ఎంతో మంచి చేసిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. ఎన్నో మోసాలు చేసి, అబద్ధాలు చెప్పి, దుర్మార్గంగా పరిపాలన చేసిన ఆయన పరిస్థితి ఏంటో ఇట్టే అర్థమవుతుంది. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సింగిల్ డిజిట్‌కు రావడం ఖాయం. ఆ రోజు త్వరలోనే వస్తుంది. దానికోసం మనం అంతా గట్టిగా శ్రమించాలి.ఇంతకు ముందు మన హయాంలో బహుశా కార్యకర్తలకు అనుకున్న మేరకు చేయలేకపోవచ్చు.

జూన్‌లో మనం ప్రమాణ స్వీకారం చేస్తే.. మార్చి కల్లా కోవిడ్ లాంటి మహమ్మారిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఆ తర్వాత రెండు సంవత్సరాలు పాటు ప్రజల ఆరోగ్యం మీద పాలన మీద ఎక్కువగా ధ్యాస పెట్టి నడపాల్సి వచ్చింది. కార్యకర్తలు పడుతున్న కష్టాలు మీ జగన్ చూశాడు. మీరు చూపిస్తున్న తెగువన కూడా మీ బిడ్డ జగన్ చూశాడు.

మీ అందరికీ మాట ఇస్తున్నాను. వచ్చే జగన్ 2.0లో మీ అందరికీ పెద్ద పీట వేస్తాడు. ఒక రాత్రి వచ్చిన తర్వాత పగలు రాకతప్పదు. కచ్చితంగా మంచి రోజులు వస్తాయి. మరలా మనమే అఖండమైన మెజార్టీతో వస్తాం అంటూ వైయస్ జగన్ ధీమా వ్యక్తం చేస్తూ, సమావేశంలో ప్రతి ఒక్కరికి ఆత్మస్థైర్యం కలిగిస్తూ.. పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

# సింహాచలంలో భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలే

### శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

సింహాచలం చందనోత్సవంలో జరిగిన ఏడుగురు భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ "ఈ దుర్ఘటనపై ప్రభుత్వం తక్షణం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. హైలెవల్ కమిటీ పేరుతో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించిన అయిదుగురు మంత్రులు నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే ఈ సంఘటన చోటుచేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మరణాలకు ఈ మంత్రులే బాధ్యత వహించాలని అన్నారు.సింహాచలం చందనోత్సవం నాడు లక్షలాధి మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ ఉంటారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు సింహాచలంకు తరలివస్తుంటారు. ప్రతిఏటా ప్రభుత్వం భక్తుల రద్దీ దృష్ట్యా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను చేస్తుంటుంది. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల సమన్వయంతో అన్ని వసతులు, భద్రత కల్పిస్తుంటారు. ప్రతిఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. నిన్న జరిగిన దుర్ఘటన చాలా బాధాకరం. ఏడుగురు దుర్మరణం పాలవ్వడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ సంఘటన జరిగింది. ప్రచార ఆర్భాటంపై చూపించే శ్రద్ధ, భక్తుల భద్రతపై చూపించలేదు. బాధ్యతలను పక్కకుపెట్టి, వీఐపీల సేవకే అధికారులు పరిమితం అయ్యారు. భక్తులు ఎంతమంది వస్తారు, ఏర్పాట్లు ఎలా చేయాలి, భక్తుల రద్దీని ఎలా క్రమబద్ధీకరించాలి, గతంలో చేసిన ఏర్పాట్ల కన్నా మెరుగైన చర్యలు చేపట్టాలనే ఆలోచనే చేయలేదు. ఏడుగురు చనిపోయిన దుర్ఘటన జరిగిన విషయం తెలియగానే మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ హుటాహుటిన విశాఖకు వచ్చి, బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. పార్టీ పరంగా రెండు లక్షల రూపాయలు పరిహారంగా అందించారు. బాధిత కుటుంబాలు కోరుతున్నట్లుగా వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సీఎం, డిప్యూటీ సీఎం వంటి బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు స్పందించలేదు. కానీ ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ బాధ్యతతో వ్యవహరించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఆత్మస్థైర్యం కల్పించారు. - హైలెవల్ కమిటీ అంటూ వచ్చిన మంత్రులు ఏం చేశారు? గత వారం రోజుల కిందట అయిదు గురు మంత్రులు విశాఖకు వచ్చి సింహాచలం చందనోత్సవంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాచలం క్షేత్రంలోనే వారు మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో ఎన్నడూ చేయని విధంగా అయిదుగురు మంత్రులం ఏర్పాట్లపై సమీక్ష జరిపాం, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్ణయాలు చేస్తున్నాం, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. కానీ ఉత్సవంలో ఏం జరిగిందని చూస్తే, చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా విషాదాన్ని మిగిల్చింది. వారి నిర్లక్ష్యానికి ఫలితం ఏడుగురి దుర్మరణం. దీనికి మంత్రులే పూర్తి బాధ్యత వహించాలి. ఏనాడు సింహాచల క్షేత్రంలో ఇటువంటి దారుణం జరగలేదు. చిన్నచిన్న ఘటనలు మినహా ఇలా మరణాలు చోటుచేసుకోలేదు.- చంద్రబాబు బాధ్యతారహితంగా మాట్లాడారు ఇక సీఎం చంద్రబాబు బాధ్యతారహితంగా మాట్లాడారు. సింహాచలంలో భారీ వర్షం కురవడం వల్లే గోడ కూలిందని తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. వాతావరణశాఖలో ఎంత వర్షం కురిసిందో లెక్కలు ఉంటాయి, దానిని బయటపెట్టాలి. సంఘటన జరిగినప్పుడు భారీగా గాలులు వీచాయి, కొంత వర్షం కురిసింది. దీనిని అడ్డం పెట్టుకుని సీఎం, డిప్యూటీ సీఎంలు భారీ వర్షాలు కురిసాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీనిపై కొద్దిగానైనా బాధగా అనిపించడం లేదా? ఇటువంటి ఘటన ప్రభుత్వానికి తలవంపులు, సిగ్గుపడే అంశం కాదా? ఇటీవలే తిరుపతిలో ఎనిమిది మంది క్యూలైన్లలో చనిపోయారు. నిన్న సింహాచలంలో ఏడుగురు చనిపోతే చీమకుట్టినట్లైనా వారికి లేదు. ముగ్గురితో అధికారుల కమిటీ వేశారు, ఎందుకు దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయలేదు? మంత్రుల సమీక్ష ఏం జరిగిందో, హైలెవల్ కమిటీ ఏ సూచనలు చేసిందో బయటకు వచ్చేది. ప్రభుత్వంలో పనిచేసే అధికారులతో కమిటీ వేస్తే ఏం ఒరుగుతుంది. సంఘటనా స్థలాన్ని వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందంగా పరిశీలించాం.

అక్కడ నిర్మించిన గోడకు వినియోగించిన సిమెంట్ చూస్తే కనీసం దానిలో కొంచెమైనా నాణ్యత లేదు. మీడియా మిత్రులు కూడా దీనిని చూశారు. ఇంత నాసిరకంగా వారం రోజుల్లో గోడ నిర్మిస్తారా? దీనికి ఎవరు ఆదేశాలిచ్చారు. చందనోత్సవం తేదీని ఈరోజే ప్రకటించారా? హైలెవల్ కమిటీ అంటూ వెళ్ళిన అయిదుగురు మంత్రులకు ఇలా చేయకూడదని తెలియదా? ఈ గోడను ఎవరి కాలంలో కట్టారో, వైయస్ఆర్‌సీపీ హయాంలో కట్టారో చూస్తామంటూ బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు మాట్లాడుతున్నారు. - దేవాదాయశాఖకు పూర్తిస్థాయి కమిషనరే లేరుసమీక్షా సమావేశం అనంతరం క్యూలైన్లు, ఆహార పంపిణీ, మంచినీటి వసతి, బస్సులు ఎక్కడి వరకు వస్తాయి, భక్తులు ఎలా దర్శనం కోసం వెడుతున్నారనే అంశాలను ఈ హైలెవల్ కమిటీ లోని మంత్రులు పరిశీలించిందా? దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం హిందు ధర్మపరిరక్షణ, దేవాలయాల పునరుద్ధరణ అంటూ మాట్లాడుతోంది. కనీసం రాష్ట్రంలో దేవాదాయశాఖకు పూర్తిస్థాయి కమిషనర్ లేరు. ప్రమోటీకి ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించి బాధ్యత లేకుండా మొత్తం శాఖనే నిర్వీర్యం చేశారు. కొందరు అధికారులపైన కూటమిలోని ప్రభుత్వ పెద్దలకు ఉన్న మమకారంకు భక్తుల ప్రాణాలను ఫణంగా పెడతారా? ఎప్పుడైనా ఇంతకాలం రాష్ట్రంలో ఒక ఐఎఎస్ స్థాయి అధికారి ఉండాల్సిన దేవాదాయశాఖ కమిషనర్ స్థానంలో ప్రమోటీలతో ఇన్‌చార్జీలుగా నడిపించారా? సోషల్ మీడియాలో ఒక వీడియోలో వైరల్ అవుతోంది. దానిలో హైలెవల్ కమిటీ అర్జెంట్‌గా గోడ కట్టమన్నారు, నేను నాలుగు రోజుల్లో గోడను నిర్మించలేను అని చెప్పినా వినకుండా అర్జంట్‌గా గోడ కట్టాల్సిందేనంటూ ఒత్తిడి చేశారని కాంట్రాక్టర్ చెబుతున్నారు. ఏదేనా నిర్మాణం చేయాలంటే దానికి టెండర్ ప్రక్రియ ఉంటుంది. నిర్మాణానికి డిజైన్ ఉంటుంది. ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులు ఉండాలి. అటువంటివి ఏమీ లేకుండా అంత హడావుడిగా గోడ నిర్మించమని ఆదేశించింది ఎవరు? దీని వెనుక ఉన్న పెద్దలు ఎవరు? ఇవ్వన్నీ బయటకు రావాలంటే జ్యుడీషియల్ విచారణ నిర్వహించాలి.

ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలనే ఆలోచనే చేయడం లేదుసింహాచల క్షేత్రంలో ఏడు గురు భక్తులు చనిపోతే ఈ శాఖకు, హైలెవల్ కమిటీలోని మంత్రు లకు ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయాలి, సంప్రోక్షణ నిర్వహించాలనే ఆలోచన ఇప్పటి వరకు రాలేదు. ఈ ఘటనపై కనీసం సమీక్షించుకున్నారా? కనీసం ఆచార, సంప్రదాయాలను కూడా పాటించే తీరిక లేదా? సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కూడా ఇటువంటి ఆలోచన ఎందుకు రాలేదు? పవన్ కళ్యాణ్ కేవలం తన పార్టీకి చెందిన వారికి మాత్రమే సంతాపం ప్రకటించారు. ఏడుగురు భక్తులు చనిపోతే కేవలం ఇద్దరు తన పార్టీ వారికే డిప్యూటీ సీఎం, జనసేన నేత పవన్ కళ్యాణ్ సంతాపం చెప్పడం ఎంత వరకు సమంజసం. గతంలో రామతీర్థంలో రాముడి తల నరికిన ఘటనలో ఆవేశంతో మాట్లాడిన ధర్మకర్తలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు? సీఎం, డిప్యూటీసీఎం సంఘటనా స్థలానికి రారు. ప్రతిపక్షనేతగా వైయస్ జగన్ స్పందించి వచ్చి మాట్లాడితే దానిని ఎగతాళి చేస్తున్నారు. దీనికి సిగ్గుపడాలి. కూటమి ప్రభుత్వం చేయని పని, ప్రతిప క్ష నేతగా వైయస్ జగన్ చేశారు. ఇదేనా దేవాలయాలు, భక్తు ల పట్ల వారికి ఉన్న శ్రద్ధా? అని బొత్స సత్యనారాయణ మండి పడ్డారు. ఈ మీడియా సమావేశంలో విశాఖ పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కుంభా రవిబాబులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ ఆలయంలో అన్న సంతర్పణ



ప్రజా భూమి, మంత్రిపాలెం: జిల్లాలోని మంత్ర పాలెంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అన్న సంతర్పణ జరిపించారు. మంత్రి పాలెం పెద్దలు జెర్రిపోతుల అప్పారావు, అల్లుమల్ల రాజు, సేనాపతి గంగరాజు , పచ్చి కోరి రమణమూర్తి, సేనాపతి ముసలి నాయుడు, కర్ణం రెడ్డి అచ్చి నాయుడు,పలువురు పెద్దలు అన్న సంతర్పణ లో పాల్గొని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి సేవలో తరించారు.

## పెన్షన్లు పంచిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు



ప్రజా భూమి విశాఖ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం 92 వ వార్డు శ్రీరాంనగర్, ప్రశాంతి నగర్ శ్రీనుబాబు నగర్ లో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గణబాబు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వార్డు ప్రెసిడెంట్ బూత్ ఇంచార్జిలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎ.రంగంపేటలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర..!



ప్రజాభూమి,చంద్రగిరి

చంద్రగిరి మండలం ఎ. రంగంపేట గ్రామంలో వైభవంగా గంగ జాతర వేడుకలు జరిగాయి. ఈ జాతర కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఎ ఎం సి చైర్మన్ గౌస్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ ఏజీ పల్లి బాల, సక్కూరు ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పులివర్తి వినీల్ గ్రామస్థులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. తలకు పాగాగట్టి ఎగువ వూరు నడివీధి గంగమ్మ తల్లి, దిగువ వూరిలోని దొడ్డి గంగమ్మ తల్లులకు సారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు వినీల్ తీసుకొచ్చిన సారెలను అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించి, ఆయనను సత్కరించారు.
అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎ ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన నాగమణి..!



ప్రజాభూమి,చంద్రగిరి

సాదారణ బదిలీల్లో బాగంగా అలిపిరి పోలీస్టేషన్ లో పనిచేస్తున్న మహిళా ఎ ఎస్ ఐ చంద్రగిరి కి బదిలీపై వచ్చారు. గతంలో చంద్రగిరి లో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, మహిళా ఎ ఎస్ ఐ గా సుమారు 7 సంవత్సరాలు పనిచేసిన నాగమణి, అలిపిరి కి బదిలీపై వెళ్లి ,అక్కడ 6 సంవత్సరాలు విధులు నిర్వహించారు. తిరిగి చంద్రగిరి స్టేషన్ కు బదలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ చంద్రగిరి లో తనకున్న అనుభవంతో పై అధికారుల ఆదేశాలు అనుసరిస్తూ, మండలంలో శాంతి భద్రతలు కాపాడుతానన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళల రక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## భారత ప్రభుత్వం సైన్యానికి పూర్తి అధికారం ఇవ్వడం సంతోష్కరం

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

భారత్ ప్రభుత్వం భారత సైన్యం కి పూర్తి అది కారాలు ఇవ్వడం సంతోషదాయకం. అని మాజీ ప్రభుత్వ సలహాదా రు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారత త్రివిధ దళాధిపతులకు పాకిస్తాన్ పై యుద్ధం చేయుటకు సర్వ అధికారాలు ఇవ్వడం. ప్రతిపక్షాలు అన్నీ కూడా ప్రభుత్వానికి మద్దతు తెలపడం భారత్ లోని 140 కోట్ల ప్రజలు హర్షిస్తున్నారని ఆయన అన్నారు. మొదటి నుండి భారత శాంతి సహనం అంటూ మనపై ఎన్నిసార్లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసినను వారికి మనం తగిన గుణపాఠం చెప్పనందునే చెప్పనందునే ఈ విధంగా జరుగుచున్నదని. అలాగే బెనర్జీ భుట్టో కుమారుడు బిలాత్ భుట్టో సింధు జలాలను ఆపితే రక్తం ఏరులై పారుతుందని భారత ను భయపెట్టే విధంగా మాట్లాడడం చూస్తుంటే ఇప్పుడు భారత ప్రభుత్వం ఒకప్పటి మన ఆక్రమిక కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోవాలని అక్కడి ప్రజలు కూడా భారత్లో కలిసే దానికి సుముఖంగా ఉన్నారని. పాకిస్తాన్ కు కోలుకోలేని దెబ్బ కొట్టాలని పాకిస్తాన్ పేరుకే ప్రజాస్వామ్యం కానీ అంతామిలటరీ ప్రభుత్వమే పెత్తనం అని అన్నారు కాశ్మీర్ ముఖ్యమంత్రి ఉమర్ అబ్దుల్లా. హైదరాబాద్ ఎంపీ ఓవైసీ కాంగ్రెస్ ఎంపీ శశిధర్ వారు కూడా పాకిస్తాన్ అంతు చూడాలని బహటంగానే ప్రకటనలు చేస్తున్నారు . భారత్ ఆర్మీ సైనికులకు త్రివిధ దళాలకు చెందిన వారికి యావత్ భారతదేశం వారికి జై కొట్టడం జరుగుతున్నదని. పాకిస్తాన్ పై ఘనవిజయం సాధించాలని తీవ్రవాదుల్ని అంతం చేయాలని. ఆ భగవంతునికి ప్రజలు పూజలు ప్రార్థనలు చేస్తున్నారని ఆయన అన్నారు.

## రాజధాని కేంద్రంగా అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం కొరకు మండలం నుండి 60 మందిని పంపించిన మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామల దేవి ఎమ్మార్వో దామోదర్ రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారి మఠం మండలం నుండి రేపటి రోజున ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణం కొరకు బ్రహ్మంగారి మఠం మండలం నుండి దాదాపుగా 60 మందిని అమరావతికి మన మండలం నుండి పంపడం అయినది అని ఎమ్మార్వో దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామల దేవి , ఎమ్మార్వో దామోదర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ ఏవో మల్లికార్జునరావు, మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర,వెలుగు సిసి బాలయ్య,విఆర్వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా మే డే

**- భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటియుసి ఆద్వర్యం లో మేడే జెండా ఆవిష్కరణ**

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు**



ప్రజాభూమి, వేంపల్లె

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి వేంపల్లి మండల సమితి ఆధ్వర్యంలో 139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సన్నద్ధం కావాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్పు చేయడానికి బీజేపీ మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని అన్నారు. 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గపు చర్యని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అందించి దేశ జనాభాలో 48 కోట్లు మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, భవన నిర్మాణ, ఆటో హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 35 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడే ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, మండలాధ్యక్షుడు దస్తగిరి, కోశాధికారి బుజ్జిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమాల్ బాషా, చలపతి,సిద్దయ్య, కిట్టయ్య, ఆది, బాబా, సుబ్బారావు, నాగేంద్ర, ప్రభాకర్, శ్రీను, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం బంద్ ను జయప్రదం చేయండి

ప్రజాభూమి, వి.ఆర్ పురం.

ఈనెల రెండవ తేదీన జరిగబోయే (అంటే నేడు జరగబోయే) మన్యం బందును జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పులి సంతోష్ కుమార్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు పూణెం ప్రదీప్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నేడు ఏజెన్సీలో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయ నియామకాల్లో 100 శాతం ఉద్యోగాలు గిరిజన యువతి, యువకులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జిఓ నెంబర్ 3 రద్దు చేయడం వల్ల నేడు ఏజెన్సీలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువకుల పరిస్థితి దారుణంగా ఉందని, ఆరు శాతం రిజర్వేషన్తో ఉద్యోగ నియామకాలు చేపడితే ఆదివాసీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే స్థానిక ఆదివాసీలకు 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చేయాలనీ, ఆదివాసీలకు స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. రేపు జరగబోయే మన్యం



బందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, విద్యార్థి , వ్యాపార, విద్యాసంస్థలు, మేధావులు , విద్యావంతులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు అందరూ సహకరించాలని కోరారు.

## పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

**- పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ**

**- సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**

ప్రజాభుమి ప్రతినిధి, విజయవాడ:

పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత ఏర్పడుతోందని.. పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం సీసీఎల్ఏ జయలక్ష్మి అధికారులతో కలిసి విజయవాడ తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం–82 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయం పరిధిలో 294 పెన్షన్లు ఉండగా.. ఎం.శ్రీను, బి.భూలక్ష్మి (దివ్యాంగ పెన్షన్లు), వై.వెంకటేశ్వరమ్మ, దుర్గా భవాణి (విడో పెన్షన్లు)లకు పెన్షన్లు అందించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా



జి.జయలక్ష్మి మాట్లాడుతూ అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గాలు, మండలస్థాయి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందని తెలిపారు. సీసీఎల్ఏ వెంట యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి ప్రధాత వైఎస్ఆర్ పేరు తొలగించి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంట దెబ్బతిన్న రైతుకు హెక్టారుకు 20,000 ప్రకటించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

**630 మంది రైతులకు 1.30 కోట్ల రూపాయలు**

**పది నెలలలో కూటమి ప్రభుత్వం విఫలం**

**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



ప్రజాభూమి, పులివెందుల

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల లింగాల మండలంలో చోటు చేసుకున్న ఉద్యాన పంటల నష్టానికి రైతులకు పరిహారం ఇచ్చేందుకు వైయస్ ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 630 మంది రైతులకు హెక్టార్ కు 20 వేల చొప్పున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పరిహారం ఇచ్చేందుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఈ పరిహారానికి సంబంధించిన త్వరలోనే ఆయా గ్రామాల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రైతులం దరికీ డీడీలు అందేలా చూస్తామన్నారు. 630 మందికి రూ. 1.30 కోట్ల పరిహారాన్ని డీడీల రూపంలో అందజేస్తున్నాము అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది అని ఆయన అన్నారు.తన బాధ్యత ను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. 26 కోట్లతో అరటి రైతుల కోసం వైయస్ ఆర్సీపీ ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ ను ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. కానీ దానిని వినియోగంలోకి తీసుకురావడంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విఫలమైంది ఆయన అన్నారు. పులివెందుల పట్ల, రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ కోల్డ్ స్టోరేజ్ ను వినియోగంలోకి తీసుకొచ్చి ఉంటే ధరల స్థిరీకరణకు అవకాశం ఉండేది ఆయన అన్నారు. ధరల స్థిరీకరణ జరిగితే రైతుకు ఎంతో ప్రయోజనం కలిగేది అన్నారు. గత నెలలో అరటి ధర ఓ మోస్తారు గా ఉండేది అన్నారు. ఇప్పుడు అరటి ధర పడిపోయి రైతుకు గిట్టుబాటు కావడం లేదు అన్నారు. పులివెందులలో 30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. దాన్ని వినియోగంలోకి తీసుకురావడం, మెడికల్ కాలేజ్ నిర్మించి 50 సీట్లు మంజూరు అయ్యేలా వైసీపీ ప్రభుత్వం చేస్తే వచ్చిన సీట్లను వద్దని లేఖ రాసి వెనక్కి పంపించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదే అన్నారు. 6 సార్లు పులివెం దుల నుంచి ఎమ్మెల్యేగా, కడప నుంచి నాలుగుసా ర్లు ఎంపీగా, రెండుసార్లు సీఎం గా గెలిచి వైయస్ ఆర్ పులివెందులను అభివృద్ధి చేస్తే ఇప్పుడు మెడికల్ కాలేజీకి ఆయన పేరును తీసివేసి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుంది అన్నారు. మెడికల్ కాలేజీ మెయిన్ గేట్ కు ఉన్న వైయస్ఆర్ పేరు తొలగిస్తారేమో కానీఈ ప్రాంత ప్రజల్లో, రాష్ట్ర ప్రజల్లో ఆయనకున్న స్థానాన్ని అయితే చెరిపి వేయలేరు అన్నారు. చెయ్యని పనులు చేసినట్లు చెప్పుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. ఏ పని ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. గండి క్షేత్రంలో 26 కోట్లతో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా చిన్న చిన్న పనులు చేయలేక అసంపూర్తిగా వదిలేయడం జరిగిందన్నారు . కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో గంజాయి రవాణా విస్తృతంగా పెరిగిపో యింది అన్నారు. వైసీపీ ప్రభుత్వం మద్యపానాన్ని కట్టడి చేస్తేఈ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా వీధికి ఒక మద్యం షాపు వెలిశాయన్నారు.మళ్ళీ మళ్ళీ అకాల వర్షాలకు అరటి దెబ్బతింటూనే ఉంది కూటమి ప్రభుత్వ నాయకులకు కనిపించలే దా అన్నారు. ఇచ్చిన మాటలు నిలబెట్టు కోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ బదిలీల చట్టం 2025 పై హైకోర్టు స్టే విధించడం హర్షనీయం

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ బదిలీల చట్టం 2025 అమలుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే పై జాతీయ అంధుల సమాఖ్య రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి మోపూరి రామసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ బదిలీల చట్టం లోని రూల్ 3, 4, 5, 10, 11 లోని విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు బదిలీల నుండి మినహాయిం పు కోరడం జరిగిందని, జాతీయ అంధుల సమాఖ్య తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సంతోష్ కుమార్ ఈ చట్టం విభిన్న ప్రతిభావంతు లైన ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గు రిచేస్తుందని, ఇది విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం 2016 కు విరుద్ధంగా ఉందని న్యాయస్థానా నికి తెలియజేశారు. సంతోష్ కుమార్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ బదిలీల చట్టంపై తక్షణమే 31.07.2025 వరకు స్టేటస్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. దీని ప్రకారం, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ప్రస్తుత స్థితి కొనసాగుతుందని, ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ నిలిపివేయబడు తుందన్నారు. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి మోపూరి రామసుబ్బయ్య మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న సంతోష్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, సంతోష్ కుమార్ స్వయంగా నూరు శాతం అంధులు కావడం, వికలాంగుల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

## వైసీపీ ప్రచార సంయుక్త కార్యదర్శికీ ఘన సన్మానం

**- పార్టీ అభివృద్ధికి కృషి చేయండి**

ప్రజాభూమి, వేంపల్లె



వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా ని ఆ పార్టీ వేంపల్లి మండల ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఆయన నియామకం పట్ల అభినందించారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధినేత ఆదేశాల మేరకు తమ పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేయాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు వెళ్లాలని, కూటమి ప్రభుత్వం విఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపిటిసిలు కటిక చంద్ర, మణి గోపాల్ రెడ్డి, భారతి, రహమతుల్లా ఖాన్, హబీబుల్లా, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన స్తూపం వద్ద మేడే

ప్రజాభూమి, జీలుగుమిల్లి




పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలు అనుసరంగా మే డే సందర్భంగా కష్టపడే ప్రతీ శ్రామికుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జీలుగుమిల్లి మండల కేంద్రం జనసేన దిమ్మ దగ్గర మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం కి ముఖ్య అతిథి గా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవి విచ్చేసి జెండా ఎగురు వేశారు.జనసేన పార్టీ తరుపున మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిర్రి శ్రీను, కోలా మధు, చిర్రి రామ్ పండు, దేవిడ్ రాజు, శేఖర్, ఎన్ డి ఏ నాయకులు,రామన్నపాలెం యూత్, ఆటో యూనియన్ వారు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా మేడే ఉత్సవాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలో సిఐటి యు ఆధర్యంలో 8 గ్రామాలలో జెండా ఆవిష్కరణలు జరిగియి. రాచన్న గూడెం, కామయ్యపాలెం, లక్ష్మీపురం, అంకంపాలెం, ములగలంపల్లి బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగినవి. జీలుగుమిల్లిలో సిఐటియు అన్ని సంఘాలు సభ్యులు స్కీం వర్కర్లు బిల్డింగ్ వర్కర్స్ ఉద్యోగులు ఆటో వర్కర్స్ పాల్గొని మండల హెడ్ క్వార్టర్ లో ర్యాలీ చేసి సభ జరిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ, బిస్కెట్లు,చాక్లెట్లు, అరటి పళ్ళు పంచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలు చేయాలని రైతులకు మద్దతు ధర ప్రకటించాలని, లేబర్ కోర్టులు రద్దు చేయాలని వారు అన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడికి హార్దిక చేయూత

ప్రజా భూమి, జీలుగుమిల్లి



భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చినట్లు జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డిమడుగు రవికుమార్ అన్నారు.జీలుగుమిల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో ఘనంగా మేడే వేడుకలు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.కార్మికులకు ఎల్లప్పుడూ తోడుగా జనసేన పార్టీ ముందుంటుంది అని ఆయన అన్నారు.గడ్డమనకు కాంప్లెక్స్ లో జనసేన జెండా ఎగరవేసిన జనసైనికులు.మేడే ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మికుడు జనసేన కార్యకర్త మెడబలిమి రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని జీలుగుమిల్లి జనసేన మండల కమిటీ ద్వారా అందజేశారు.జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ ప్రెసిడెంట్ పసుపులేటి రాము, జనసేన నాయకులు చిర్రి శ్రీనివాస్, పేరాబత్తుల దేవిడ్ రాజ్, జన సైనికులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినదిస్తూ అంగరంగ వైభవంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపురంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ మండల కన్వీనర్ చోడెం దుర్గ హాజరై పార్టీ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ కార్మికుల పని గంటలను తగ్గించి, కార్మిక హక్కులను కాపాడడం కోసమే ఈ ఎర్రజెండా ఆవిర్భవించిందని అన్నారు. సిపిఐ పార్టీ అనేక కార్మిక చట్టాలు తేవడంలో ముఖ్యపాత్ర పోషించిందని చెప్పారు. కార్మిక కర్షకులు పక్షం అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఈ ఎర్రజెండాకు ఉందని ఈ మేడే కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా రామన్నగూడెం,కండ్రికగూడెం గ్రామాల్లో పార్టీ పతాకాలన్ని ఎగురవేసి, మే డే వేడుకలను నిర్వహించడం జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో మునీశ్వరరావు, దుర్వా దుర్గారావు, పోసియ్య, బుద్ధుల ముత్యాలమ్మ, నారి చెల్లమ్మ, సూర్యచంద్రం, సాయి కిషోర్, చంద్రం మోహన్, తదితరులు పాల్గొన్నారు

## న్యూ డెమోక్రసీ పార్టీకి మాజీ సర్పంచ్ గంగరాజు అందించిన సేవలు చిరస్మరణీయం

ప్రజాభూమి,బుట్టాయగూడెం



పులి రాముడుగూడెం మాజీ సర్పంచ్ కుంజా గంగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. మాజీ సర్పంచ్ కుంజా గంగరాజు సంస్మరణ సభ గురువారం న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో గంగరాజు సభ్యత్వం పొంది అంచలంచెలుగా ఎదుగుతూ, పులిరాముడు గూడెం గ్రామ కమిటీ కార్యదర్శిగా, మండల కమిటీ కార్యదర్శిగా ఎదిగారని నాలుగు దశాబ్దాలుగా, పంచాయితీ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో నెగ్గుతూ ఎక్కువ కాలం సర్పంచ్ గా సేవలందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మల సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యులు పోరండ్ల శ్రీనివాస్ ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు కారం రాఘవ,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కురసం లత, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కార్యదర్శి గురుగుంట్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉ ద్దండం ఏసుబాబు, ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు కారం లక్ష్మి, మడి శ్రీరాములు, మడకం వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర సన్ సిటీ ఫేజ్ 3 ప్రారంభం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిది





.ఏలూరులోని కొత్తూరు జూట్ మిల్ వద్ద నూతనంగా రాఘవేంద్ర సన్ సిటీ ఫేజ్ త్రీ లేఔట్ ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ కుంటున్న పడిపోయిందని, అభివృద్ధి అనగారి పోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి దృశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల కాలంలో ఏలూరు నగరంలో అనేక లేఔట్ లో ఏర్పడ్డాయని తెలిపారు. ఆకుల శ్రీనివాస్ కొత్తూరు వద్ద ఏలూరు సిటీకి దగ్గర్లో రాఘవేంద్ర సన్ సిటీని ఎంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. శ్రీనివాస్ ముందు ముందు అనేక ఫేజ్ లు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఏ ఎంసి చైర్మన్ బొద్దని శ్రీనివాస్, ఎస్కే శ్రీను, గుండా దుర్గారావు, నారా శేషు, తదితర నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు: ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



.అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పేదప్రజల ఆర్థిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఏలూరు 34వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, భర్త చనిపోయిన మహిళలకు మంజూరైన పెన్షన్ సొమ్ములను వారికి అందించి వారిలో భరోసా నింపారు. అలాగే వృద్దులు, వికలాంగులకు కూడా పెన్షన్ సొమ్ములను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేతలు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. దీంతో ప్రతీనెలా ఒకటో తేదీనే అర్హుల ఇళ్ళకే సామాజిక పెన్షన్ల సొమ్ములు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇదే బాధ్యతతో ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. మేమూ మా రాజధాని నిర్మాణంలో భాగస్వాములమయ్యామని గర్వంగా చెప్పుకునే రీతిలో కూటమి ప్రభుత్వాధినేతలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి వన్ ధన్ యోజన తో గిరిజన ఆర్థిక వికాసం: ఐటిడిఎ పి ఓ కె. రాముల నాయక్.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



ప్రధానమంత్రి వన్ ధన్ యోజన కార్యక్రమంతో గిరిజనుల ఆర్థిక వికాసం సాధ్యమవుతుందని కోట రామచంద్రపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ అన్నారు. మండలంలోని నిమ్మలగూడెం గ్రామ సచివాలయంలో గురువారం మంగయ్యపాలెం వన్ ధన్ యోజన కేంద్రాల సభ్యులకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి పిఓ రాములు నాయక్ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా పి ఓ రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ప్రధానమంత్రి వన్ ధన్ యోజన కార్యక్రమం అని వివరించారు. గిరిజన సంఘాలను క్లస్టర్ గా ఏర్పరిచి వారు సేకరించిన ఉత్పత్తులను మెరుగుపరిచి, వాటికి మరింత విలువ జోడించి, కనీసం మద్దతు ధర లభించేటట్లు చేసి, గిరిజనులకు ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ మొత్తం ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాలను కూడా రూపొందిస్తుంది అన్నారు. గిరిజన వస్తువులను సేకరించి, కేంద్రీకృత జీవనోపాధి అభివృద్ధికి ప్రోత్సహించడం ఈ కేంద్రాల లక్ష్యం అన్నారు. వన్ ధన్ యోజన కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని గిరిజనులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చిరాజు, పాల్గొన్నారు.

## మధ్యాహ్నానికే 85 శాతం పింఛన్లు పంపిణి పూర్తి..

**పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ప్రభుత్వం అందిస్తు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. ఆమ్రపాలి పేర్కొన్నారు. గురువారం పెదపాడు మండలం వట్లూరులో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లతో కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసు కున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు ప్రత్యేక అధికారి వివరించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,59,685 మంది పింఛను దారులకు ప్రభుత్వం రూ. 112.98 కోట్లు విడుదల చేసిందన్నారు. గురువారం మధ్యాహ్నం నాటికే 2,21,148 మంది పింఛను దారులకు రూ. 95.99 కోట్లు(85శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీకి 5,292 మంది సిబ్బంది ఉదయం 7.00 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. మే 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వ తేదీ శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.ఆర్. హయాంలో రూ. 35 తో మొదలైన పింఛన్లు ఈనాడు 4 వేల రూపాయలకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ. 4 వేల పింఛన్ లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు హయాంలో రూ. 2,840 కు పెరిగిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన పింఛన్లు తో సహా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం 26 రోజుల్లో బకాయిలతో సహా పింఛన్ అందించడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది మచ్చుతునక అన్నారు. గ్రామంలో పక్షవాతంతో మంచం పట్టిన వృద్ధుడుని పరామర్శించే సమయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చూచి కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సందర్భంగా అతనికి ధైర్యానిస్తూ ఇప్పుడే ప్రత్యేక అధికారి వారు ప్రస్తుత పెన్షన్ ను రూ. 15 వేలుకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. వీరి వెంట డిఆర్డిఏ పిడి. డా. ఆర్. విజయరాజు, ఏఎంసి చైర్మన్ గారపాటి రామసీత, తహాశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడివో అమీల్ జమ, స్థానిక నాయకులు కొమ్మన లక్ష్మణమోహన్, తదితరులు ఉన్నారు.

## వాడవాడలా మే డే వేడుకలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో వాడవాడలా కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేశారు. బుట్టాయిగూడెం మండల కేంద్రంలో సిఐటియు జెండాను గురువారం సిఐటియు మండల నాయకురాలు వి ఎస్ కృపామణి, పుష్ప సిఐటియు పథకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆదివాసి విజ్ఞాన కేంద్రం నందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభ లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 43 కార్మిక చట్టాలను మార్చాలని చూస్తున్నట్లు ఆరోపించారు. ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, వారి సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, కార్మికుల నుండి ఇతర హక్కులను లాక్కోవాలని ప్రభుత్వాలు చూస్తు న్నాయని అన్నారు. వెంటనే ఈ లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులంతా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. కార్మికులంతా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేయబోతున్నారని చెప్పారు. ఈ సమ్మెకు కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగతాయారు,చోడెం. పోసమ్మ, వీరమణి, శ్రీదేవి, దయామణి, శేఖర్, నాగేశ్వరరావు, భీమరాజు, బాబ్జి, శ్రీనివాస్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఆశ్రమ హాస్పిటల్ లోని మానసిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆశ్రమ హాస్పిటల్ లోని మానసిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న మానసిక ఆరోగ్య కేంద్రాల సందర్శించి వాటి యొక్క స్థితిగతులు,సౌకర్యాలు మరియు రోగులకు అందుతున్న సౌకర్యాలు పైన ఇదిగా రిపోర్టు పంపవలసిన ఉందని అందులో భాగంగా ఈ మానసిక ఆరోగ్య కేంద్రం సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉందని, అలాగే రోగులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందిస్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ హాస్పిటల్ సీఈవో హనుమంతరావు, వైద్యాధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మేడే ఉత్సవాలు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటలకల్లా మండలంలోని మారుమూల గ్రామాల లో మేడే కార్యక్రమాలు నిర్వహించుకుని, ముఖ్య నాయకత్వం అంత వి ఆర్ పురం నుండి రేఖపల్లి ప్రధాన స్తూపం సెంటర్కు ర్యాలీ ద్వారా రావడం జరిగింది. ప్రధాన సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే ఆవశ్యకతను మేడేకు కార్మికులకు ఉన్నటువంటి సంబంధాన్ని కార్మిక, కర్షకుల, పక్షాన సిపిఎం పార్టీ పోరాటాన్ని ప్రజల అనుబంధాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, సర్పంచులు వేట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు పంకు శ్రీరామమూర్తి, గుండుపూడి లక్ష్మణరావు, చీరపు తాతబాబు, సోడే మల్లయ్య, కుంజా.కన్నయ్య, చిక్కాల.రామారావు, పండ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, నాలారపు ప్రకాష్ రావు, పిసా కమిటీ సభ్యులు సారా పాండురాజు, చింటూ, చిన్ని, సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి, రంగమ్మ, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి పదం దూసుకుపోతుంది..

## ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని చెప్పుకోవడానికి సంతోషంగా ఉన్నామని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) అన్నారు. ఈ మేరకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో టిడిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పుకోవడానికి తాము ప్రజలు హర్షించదగ్గ విషయం అని అన్నారు. కొండ తిమ్మాపురం నుండి లింగంపర్తి వరకు సుమారు 4.59 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు. పెద్దనాపల్లి నుండి చిన్నంపేట జంక్షన్ వరకు కోటి 30 లక్షలు. తిరుమలి బస్టాండ్ నుండి తిరుమలి వరకు 70 లక్షలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ రహదారి గత 16 సంవత్సరాలుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే పర్యటనకు వెళ్ళగా అక్కడ రైతాంగం ప్రజలు ఎమ్మెల్యే సత్యప్రభ ను వేడుకొన్నారని వెంటనే తాము అధికారంలోకి రాగానే ఈ రహదారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఈ రోడ్లు నిర్మాణానికి నాబార్డ్ నిధులు కేటాయించడం జరిగిందని గొల్లపల్లి వెల్లడించారు.

# ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ సంత రోజున మజ్జిగ వితరణ

## డాక్టర్ ఎస్. విజయ బాబు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో గత ఎనిమిది వారాలు గా వారపు సంత రోజైన గురువారం మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టింది. ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ వారపు సంత కోసం వచ్చి వెళ్లే వారికీ అణువు గా ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ,అలాగే ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యం పొందెందుకు వచ్చే రోగుల సౌకర్యార్థం వేసవి తాపం పెరుగు తుండడంతో రోడ్డు మీద వెళ్లే బాటసారిలకు మజ్జిగ వితరణ చేసి దాహార్తి తీర్చేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ గురువారం వరుపుల చిట్టిబాబు,తాళ్లూరు గొల్లజీరావు, రౌతు సహదేవుడు,గొల్ల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో మజ్జిగ వితరణ చేపట్టా మన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నాగ శ్రీనివాస్,చక్రధర్ రావు, వాగు రాజేష్,వి సత్యనారాయణ, ముత్యాల గంగరాజు,నర్ల చిదంబరం, గొల్లపల్లి వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వేసవి సెలవులకు ఇచ్చే విజ్ఞానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

వేసవి కాలం లో ఇచ్చే సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథాలయ గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ గురువారం అన్నారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏ.కృష్ణమోహన్ ఆదేశాలతో ఏలేశ్వరం నందు గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న నాలుగవ రోజు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా నాటి ఉపాధ్యాయుడు మామిడి రామారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం కథలు వ్రాయుట,నీతి పద్యాలు పటించడం, వాటి భావాలు అవపోసన పట్టడం వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని ఆయన తెలిపారు.

# పాకలపాటి ఆధ్వర్యంలో ఏలేశ్వరం లో ఘనంగా మే డే దినోత్సవం.




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లో ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని సీఐటీయూ ఏలేశ్వరం మండల నాయకులు పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు లారీ యూనియన్ ఆఫీసు నుండి వై ఆర్ సి వరకు నినాదాలు చేసుకుంటూ వెళ్లారు బాలాజీ చౌక్ సెంటర్లో కార్మికులను ఉద్దేశించి పాకలపాటి సోమరాజు మాట్లాడారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశ్రాంతి ఉద్యోగి అంజిబాబు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం పెద్ద ఎత్తున అంగన్వాడి యూనియన్ సభ్యులు కే సునీత, ఎన్ అమరావతి,పి నూకరత్నం, జె రాణి, పి దుర్గా సూర్య కుమారి, మరియు ఆశ వర్కర్ యూనియన్ కే గంగాభవాని, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, రౌతు సత్యనారాయణ, మాసా రామారావు, పెద్దబాటి గురయ్యమ్మ ,గండి వెంకటరావు కార్మికులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగ విరమణ సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం తాను పనిచేసిన సంస్థకు తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి.వి.సత్యనారాయణ పిలుపు నిచ్చారు. .స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేపట్టిన జి.సత్యనారాయణ (తిరుమాలి జి ఎస్) కు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తో తమ జీవితం ఆగిపోయింది అనుకోకుండా సంస్థకు తమ సేవలందించాలని కోరారు. ఎం ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యుబిఎం కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ 26 సంవత్సరాలు సర్వీస్ లో ఎటువంటి రిమార్కు లేకుండా క్రమశిక్షణ నిబద్దతతో తన విధులు నిర్వహించారని కొనసాగారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ఏవి ఎస్ నారాయణ, హెడ్ క్లర్క్ శేఖర్, జివి రామారావు, కే టి మూర్తులు, బి ఎస్ బాబు, ఏపిపిటీబిసి డబ్ల్యూ ఏ,ఏపిపిటిజిఈఏ కోశాధికారి భీమన పాత్ర సూరిబాబు,కే ప్రవీణ్, పి ఎస్ రావు, ఐ శివ, జె శ్రీను,కే బి కే రావు,ఎన్ వి రావు, కే మాణిక్యం, బివివి డి ప్రసాద్, జక్క శ్రీను, వీరవరం శ్రీను, గంగ, ఎల్ ఎన్ రావు,మల్లయ్య, మహిళా కండక్టర్లు విజయ, అమ్ములు,అనురాధ తదితరులున్నారు.

# చెలుకూరు రామ్ కుమార్ ఆధ్వర్యంలో మే డే



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కాకినాడ పూర్వ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రూరల్ నియోజకవర్గం వాకలపూడి గ్రామంలో కార్మికులకు మిఠాయిలు తినిపిస్తూ శుభాకంక్షలు, తెలియజేశారు. అల్పాహారము ఏర్పాటు చేసి, వారితో కేంద్ర ప్రభుత్వం ,కార్మికుల కోసం ఏర్పాటు చేసినటువంటి ,ఈ శ్రమ కార్డులు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పట్ల వారికి అవగాహన కల్పించడం జరిగింది,

# వినోద్ మిశ్రా నగర్ లో మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన కోసిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకత్వంలో ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్ల నిర్వహించారు.ప్రపంచ కార్మికులారా ఏకంకండి మేడే వర్ధిల్లాలి. సామాజిక శక్తుల ఐక్యత వర్ధిల్లాలిమతోన్మాదాన్ని ప్రతిఘటిద్దాం కార్మిక హక్కులను రక్షించుకుందాం అన్నారు. చికాగో. అమరవీరుల లక్ష్యసాధనకు కార్మిక వర్గ ఉద్యమాలలో పోరాటాలలో కర్షకుల భాగస్వామ్యం కావాలి. చికాగో అమరవీరులకు జోహార్మే డే ప్రతిజ్ఞ దినంగా పాటించండి అంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు. ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్ లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికా గో. లోఎనిమిదే గంటల పని దినం కోసం పోరాటంలో కాల్పుల్లో శ్రమజీవుల రక్తంతో తడిసిన గుడ్డ ఎర్రని జెండా సుత్తి కొడవలితో మేడే గా ప్రపంచ కార్మికుల ఏకం కండి. కార్మిక హక్కుల కోసం ఉద్యమిద్దాం అనే నినాదంతో పుట్టిక తో వచ్చిన మేడే నేడే అంటూ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి గుమ్మడి పాదాలమ్మ గిరిజన సంఘం నాయకులు రెడ్డి ఆనంద పాల్. కందుల ప్రసాద్ పందిరి ధర్మరాజు గూనాప సాయి కందుల క్రాంతి కుమార్. కొంతంరాజు పందిరి సుబ్బారావు కందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ యుం యల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మే డే

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం లో ప్రత్తిపాడు, పోతులూరు, లంపకలొవ గ్రామంలో మేడే జెండా ను సి పి ఐ ఎం ఎల్ లైబరిషన్ పార్టీ నాయకులు ఎగుర వేశారు. ఈ సందర్భంగా సిపిఐ యం యల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చ బాబు గిరిజన సంఘం అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం ముఖ్య అతిధిలు గా హాజరై ప్రశాంగించారు.కార్మికులు 8 గంటల పనికోసం, వారి హక్కుల కోసం చేసిన పోరాట త్యాగాలను కొనియాడారు. మహిళలకు రక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా పని ప్రాంతాలలో మహిళా కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, కార్మిక హక్కులను తిరిగి సాధించుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా మళ్ళీ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో బి.జె.పి మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, ఈ కోడ్లు అమలు వలన కార్మికులు తమ హక్కులను పూర్తిగా కోల్పోతారని, అందువలన ఈ కోడ్ల అమలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు ఉద్యమించాలన్నారు. దేశ ప్రజలకు ఇళ్ళు, పని కల్పించవలసిన పాలక ప్రభుత్వాలు వారికి పని లేకుండా చేస్తున్నాయని ఫలితంగా ప్రజలకు కొనుగోలు శక్తి లేకుండా పోయిందని, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో నిధులు కోత కారణంగా గ్రామీణ ప్రాంతాలలో కార్మికులకు పనులు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంత పేదలకు కూడ వర్తింప చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, గత బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కార్మిక రైతు సంఘాలు ఈ నెల 20 న జరుప తలపెట్టిన "అఖిల భారత సమ్మె"లో అన్ని రంగాల కార్మికులు, రైతులు, మహిళలు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, విద్యార్థి , యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడి నాగేశ్వరరావు దుమ్ముల సింహాచలం చిన్నం అర్జునుడు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో టీ డి పి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కార్మికులందరూ ఎగతాటి పై కొచ్చి,సమన్వయంతో తమ సమస్యలకు పరిష్కారం కోసం పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలని స్థానిక తెదేపా నాయకులు మూదినారాయణ స్వామి పిలుపు నిచ్చారు. గురువారం నాడు కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక మార్కెట్ చెందిన కార్మిక యూనియన్,తొట్టి రిక్షా కార్మిక యూనియన్ సభ్యులతో కలిసి స్థానిక శివాలయం వద్ద గల కార్మిక భవనం వద్ద ఎర్రజెండాను నారాయణస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు ఎర్ర చొక్కాను ధరించి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ కార్మిక,కర్షకులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మిక సంఘాలన్నీ ఏకృతమై సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ సంఘంలోని సభ్యుడికైనా ఏదైనా కష్టం వచ్చినప్పుడు అన్ని సంఘాలు కలిపి ఐకమత్యంతో పోరాడి ఆ సభ్యుడికి పరిహారం అందించడం గాని,సహాయం చేయడం గాని చేయవచ్చని ఆయన అన్నారు. సమాజంలో శ్రామిక,కార్మికులకు తగిన గౌరవం ఇవ్వాలని,జట్టు కూలీలు, మార్కెట్ కూలీలు వ్యాపారస్తులతో సమన్వయంతో పనిచేస్తూ తగిన ఆదాయం వచ్చేలా ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం నారాయణస్వామి ఆధ్వర్యంలో కార్మికులు కార్మికుల భవనం నుండి ఏలేశ్వరం బాలాజీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు,సన్యాసిరావుకంచు బోయిన నాగేశ్వరావు,గెద్ద రాము, కంది సత్తిబాబు,కోరాడ అప్పారావు అన్నవరం,శ్రీను,సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి తుని



శ్రీ సాయి శ్యామల తాపీ కార్మికుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మజ్జురి నారాయణరావుముందుగా కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుకార్మికుల సమక్షంలో బుధవారం ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. సంఘం భవనం వద్దఉన్న కార్మిక జెండాను కార్మికుల సమక్షంలో ఎగరవేశారు. కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి మేడే దినోత్సవ వేడుకల ఆనందంలో పాలుపంచుకున్నారు. మేడే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మజ్జురి నారాయణరావు మాట్లాడుతూకార్మికులు తమ హక్కుల కోసం తమ రక్తం చిందించి పోరాటం చేసి సాధించుకున్న రోజే మేడేగా తెలియజేశారు. కార్మికులను యంత్రాలుగా రోజూ 24 గంటలు పని చేయించే వారని అలుపెరగని పోరాటాల ద్వారా కార్మికులు 8 గంటల పని దినాలుగా తమ హక్కులు సాధించుకున్నారన్నారు. కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మజ్జూరి మజ్జిగ పంపిణీ చేశారు. కూంద్రపు చిన్నారావు, ధర్మరాజు, రాములబ్బాయి త్రిమూర్తులు , నాగరాజు గురు సమానులైన ఈ ఐదుగురు సంఘ సభ్యులకు సాల్వాలతో సన్మానం చేశారు. గౌరవంతో వారికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మజ్జూరి నారాయణరావుకు వారంతా తమ ఆశీస్సులు అందజేశారుఈ కార్యక్రమంలో పంపన పోయిన చంటి,మేకల సత్తిబాబు ,చందా శ్రీనివాసరావు. పాల్గొన్నారు.

# గోవిందపురములో కార్మిక దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురంలోసిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఏఐసీసీ టీయూ ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజుప్రసంగిస్తూ కార్మిక హక్కులుహరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ లందరికీ 41 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. అసంఘటిత కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం 200 రోజులకు పొడిగించాలని 600 రూపాయలు వేతనం ఇవ్వాలనిగిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని రాజుచెన్నారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు

# టిడిపి నాయకులు వేములకొండ జోగారావుకు హెర్నియా ఆపరేషన్

## పరామర్శించిన పలువురు టిడిపి నేతలు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక సర్వీస్ రోడ్ లో గల సాయి హాస్పిటల్ లో జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావుకు బుధవారం హెర్నియా ఆపరేషన్ నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, ముండ్రు ఎర్ర బాబు, అడబాల వెంకటేశ్వరరావు, మండపాకఅప్పన్నదొర, కొత్త ప్రసాద్ తదితరులు జోగా రావును పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రతిభవంతుడికి ఘన సన్మానం

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 579 మార్కులు తెచ్చుకునే మండలానికి ప్రథమ స్థానంలో నిలిచిన అన్నాందేవుల అన్నం దేవుల సామ్యూల్ రాజును వాళ్ళు తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ కాకినాడ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఎస్ఎస్సి 2025 పబ్లిక్ పరీక్షలు అందరికి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సన్మాన చేయడం జరిగింది మండలంలో పదవ తరగతిలో ఫస్ట్ వచ్చిన విద్యార్థిని మరియు వారు తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మెమొంటో బుక్కు 10,000 ప్రైజ్ మనీ తో ఘనముగా సన్మానించినారు మండలంలోని ప్రైవేట్ స్కూల్ కంటే గవర్నమెంట్ స్కూల్ లో చదివిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఇదే స్ఫూర్తితో మంచి ప్రతిభ కనబరిస్తూ ఇంటర్మీడియట్ డిగ్రీలో మంచి మంచి ప్రతిభ సాధించి వారు అభివృద్ధికి కృషి చేయగలరని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసించారు విద్యార్థుల గవర్నమెంట్ స్కూల్ చదివి మంచి మార్కులు సాధించినందుకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి వి ఎస్ రంగారావు, తరగతి ఉపాధ్యాయులు దాడి బాబురావు మరియు ఉపాధ్యాయులను అభినందించారు చదువు చెప్పిన గురువు గారిని తల్లిదండ్రులను మీ సొంత గ్రామమునకు మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

## –ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ, బీసీ కార్పొరేషన్, సోషల్ ఏజెన్సీ ఫర్ పీపుల్స్ ఎంప్లాయిమెంట్ సహకారంతో మోడల్ కాలనీలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ఇలాంటి గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టడానికి కారకులైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, మంత్రివర్యులు సవితమ్మ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, సతీమణి అంజలి రమేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, రాధమ్మ, కౌన్సిలర్స్ నాగమణి, సునీతమ్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి, మెప్మా సంఘాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి,11వ వార్డు టిడిపి ఇంచార్జ్ అరుణమ్మ, సరస్వతి, చిలుమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, హసీనా, ఆర్. పి లునాగలక్ష్మి, స్వప్న, అలివేలు,పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, ఉష, లక్ష్మీనారాయణ, శంకరమ్మ, శివప్ప, చౌడప్ప, నాగేష్, వినయ్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర సన్మానానికి పకడ్బందీ ఏర్పాట్లు

## -పరిశీలించిన ఎస్పీ, టిడిపి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా ఈ నెల 4వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పౌర సన్మానం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గురువారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న స్థానిక టిడిపి నేతలతో కలిసి మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాలు లోపలికి అనుమతించడం, సభా వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, వివిఐపిల వేదిక, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అదే విధంగా ఎమ్మెల్యే ఎన్ని గంటలకు సభా వేదిక చేరుకుంటారు, సన్మాన వివరాలు తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, డాక్టర్ సురేంద్ర, బాలాజీ, శ్రీనివాసరావులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పౌర సన్మానం కోసం హిందూపురం నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి అధిక సంఖ్యలో రానుండటంతో అందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలకు ఎస్పీ సూచనలు చేశారు. అదే విధంగా దృష్టిలో ఉంచుకొని తాగునీరు తదిత సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఎన్ని గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది, కార్యక్రమ ముగింపు వివరాల పరిశీలించి అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, టిడిపి నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది పిల్లల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం

## - అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

## - ఉచిత సమ్మర్ కోచింగు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

ప్రజాభూమి, అనంతపురము






జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సంకల్పంతో నెల రోజుల పాటు పోలీసు పిల్లల కోసం నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం స్థానిక పోలీసు ఇండోర్ స్టేడియంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపులో భాగంగా చెస్ , షటిల్ , పియానో, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్ శిక్షణలను అదనపు ఎస్పీ ప్రారంభించారుపిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంబంధిత అంశాలను ఇలాంటి క్యాంపులు అందిస్తాయన్నారు. అంతేకాకుండా... పిల్లలకు వేసవి సెలవులను ఆసక్తికరంగా గడిపే అవకాశం లభిస్తుందని,పిల్లలకు కొత్త స్నేహితులు, నైపుణ్యాలు లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, వివిధ క్రీడలు ఆటలకు సంబంధించిన పలువురు కోచ్ లు, పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు సిబ్బంది, పోలీసు సిబ్బంది పిల్లలు, పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి



భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం అమరావతికి విచ్చేస్తున్న సందర్భంగా వెలగపూడి, సచివాలయం ప్రాంతానికి దగ్గరలో ఏర్పాటు చేసిన 'అమరావతి పునఃప్రారంభం సభ' ప్రాంగణాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. సభావేదిక, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, అతిథులు, రాజధాని కోసం భూములిచ్చిన రైతులు కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. అలాగే సభాప్రాంగణంలో కూర్చునే వారందరికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చేసిన ఏర్పాట్లు, సభకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ఆహారం, తాగునీరు, భద్రతా ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అలాగే సంబంధిత అధికారులను ఆయా అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రితో పాటు మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లాని రాజేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకం: ఘనంగా జన్మదిన వేడుకలు, అన్నదానం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి బహుముఖ సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద గురువారం నల్లాని రాజేశ్వరి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లా బాలల సంక్షేమ సమితి (సి.డబ్ల్యు.సి) చైర్ పర్సన్ గా నల్లాని విశేష సేవలందించారని, కేంద్ర ప్రభుత్వం నుంచి 2015 లో "రాజ్య మహిళా సమ్మాన్" అవార్డును అందుకున్నారని తెలిపారు. విద్యాహక్కు చట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర ప్రభుత్వ సలహా మండలి సభ్యురాలిగా విశేష సేవలందించారని చెప్పారు. శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శిగా, ఉదయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలిగా, నల్లాని రాజేశ్వరి



ఇన్షియేటివ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ గా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. వివిధ రంగాల్లో స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తున్న పలువురిని గుర్తించి ప్రతి ఏటా పదిమందికి అవార్డులిచ్చి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో నల్లాని రాజేశ్వరి జన్మదినోత్సవ వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపాల్ డా. పతికి రమేష్ నారాయణ, విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయవాది, బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు సాకే నరేష్, ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి, సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్, సాయి ట్రస్ట్ సేవకులు నారాయణ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి నల్లాని రాజేశ్వరి అంతర్జాతీయ "సేవారత్న" అవార్డును అందుకున్నారు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (ఏఎఫ్ఏ) వ్యవస్థాపక అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్, అధ్యక్షులు మురళి వెన్నెం, కార్యదర్శి రవి కొండబోలు 2023 అక్టోబర్ 23వ తేది గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగిన అక్కినేని శతజయంతి ఉత్సవాల్లో అవార్డును ప్రదానం చేశారు" అని వారు వివరించారు.

# కార్మికుల సేవలు ప్రశంసనీయం -పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన అదనపు జిల్లా జడ్జి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సంక్షేమం కోసం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. స్థానిక లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇందిరా పార్కులో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆయా చట్టాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని, కార్మిక నాయకులు ఆయా చట్టాలపై కార్మి కులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రంగాల్లోని కార్మికులు ప్రజా సంక్షేమం కోసం అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న



సేవలు మరెవరూ చేయలేరని పేర్కొన్నారు. సమాజంలో వారికంటూ ఓ ప్రత్యేక గౌరవం ఉందన్నారు. అదే విధంగా కార్మిక చట్టాలను పూర్తిస్థాయిలో తెలుసు కుని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు కార్మికుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఎంతోమంది కార్మిక నేతలు ప్రాణాలను ఫణం పెట్టి అదే కదా చట్టాలను తీసుకురావడం జరిగిందని, వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఈ తరం కార్మిక నేతలపై ఉందన్నారు.



అనంతరం ఉత్తమ పారిశుద్ధ్య సేవలందించిన ముగ్గురు కార్మికులను అదనపు జిల్లా జడ్జి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, జడ్పీ శ్రీనివాసులు, ప్రభుత్వం న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు నాగరాజు రెడ్డి, సుదర్శన్, సిద్దు, కళావతి, సంతోషి కుమారి, సతీష్, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అబ్దుల్లా, సందీప్, రసూల్ బీ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద పాల్గొన్నారు.

# మానవ వికాసానికి చదువుతోపాటు క్రీడలు అవసరం

## -ఉచిత వేసవి బడులు పేద చిన్నారుల జీవితానికి వెలుగులు.

## -హిందూపురం డి.ఎస్.పి మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పిల్లల విద్యాభివృద్ధికి మానవ వికాసానికి చదువుతో పాటు క్రీడలు బొమ్మ, బొరుసు లాంటివని, మార్గదర్శి విద్యానికేతన్ ఉచిత వేసవి బడులు పేద చిన్నారుల జీవితానికి వెలుగులు నింపుతాయని హిందూపురం డిఎస్పీ కె.వి. మహేష్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని త్యాగరాజనగర్ లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్పల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర మిల్క్ డైరీ వ్యవస్థాపకులు కె.అరుణ, సీవి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన 37వ ఉచిత వేసవి బడులను డీఎస్పీ, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు డిఎస్పీ, సిఐ తదితరులు అక్షరాభ్యాసం గావించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంల డిఎస్పీ మహేష్ మట్లాడుతూ, చిన్నారులను పాఠశాలలో చేర్చే మునుపు క్రీడా మైదానాలు వున్నాయా? లేవా? అని పరిశీలన చేసిన తర్వాత ప్రవేశాలు చేయలని తెలిపారు. చదువుతో పాటు క్రీడలలో




కూడ రాణించాలని అభిప్రాయ పడ్డారు. సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, విద్యా వికాసానికి ఉచిత వేసవి బడులు చిన్నారులకు ఓ వరంగా ఉపయోగ పడుతున్నాయన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా వుంచి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ముద్దిరెడ్డిపల్లి ఎసియన్ సిల్క్స్ అధినేతలు లక్ష్మీదేవి, ఏసి నాగరాజు విద్యార్థులకు తీపి వంటకాలతో కూడిన భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.సి. గంగాధర్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్ గౌడ్, ఆర్మీ చలపతి, మంచుమెలోడిస్ సింగర్ గాజుల శ్రీనివాసులు, ఆర్ వి మెలోడిస్ రాజు బృందం, సాయి రామచంద్ర, మమత, శిరి, సాయి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో పోరాడుదాం-హక్కుల సాధనకు కార్మిక నేతల త్యాగాలు ఎనలేనివి..

## -కార్మిక దినోత్సవ వేడుకల్లో కార్మిక నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎన్ వెంకటేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యాద్రి పిలుపునిచ్చారు. గురువారం 139వ మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అనుబంద సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక పతాకాన్ని ఈ ఎన్ వెంకటేష్, బాలయ్య పిఏ వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులతో కలిసి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, చికాగో నగరంలో 8 గంటల పనిదినాల కోసం రక్తం చిందించి ప్రాణాలర్పించిన మహత్తర కార్మిక పోరాటం మేడేగా ప్రసిద్ధికెక్కిందన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎన్నో హక్కులు సాధించుకుండన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కార్మిక హక్కులపై తీవ్రదాడికి పాల్పడుతోందని, దీనివల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తాయని, వీరిని తిప్పికొట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహించే కార్మికులకు మున్సిపల్ శాఖ తరపున




ఘనంగా సన్మానించారు. అక్కడి నుండి కార్మికులు ఇందిరా పార్కు చేరుకుని అక్కడి నుంచి పట్టణంలో కార్మిక ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యాద్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రదర్శనలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రమానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ద్వారానే పెట్టుబడిదారులకు సంపద పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, సీనియర్ నాయకులు రాజప్ప, కెవిపిఎన్ జిల్లా కార్యదర్శి రమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి జగదీష్, మల్లి, ఆనంద్, రామచంద్ర, చంద్ర, సిఐటియు పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ, రికార్డ్ బి. యూనియన్ నాయకులు నందీశ్వర, బైలప్ప, శివకుమార్, నాగిరెడ్డి, లక్ష్మయ్య, రామకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్



మమతమ్మ, అలివేలమ్మ, బీబీజాన్, జరీనా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు అరుణ, సెక్టార్ లీడర్లు శైలమ్మ, నాగమ్మ, టాటా ఏసీ యూనియన్ మోహన్, శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ రెహమాన్, ఇర్వాన్, ఆదినారాయణ పెద్ద ఎత్తువ కార్మికులు పాల్గొన్నారు. అదే విధంగా ఎఐటి యూసి ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు.

**పారిశ్రామిక వాడలో**

తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, చైతన్య గంగిరెడ్డి పాల్గొని ఎర్ర జెండాను ఆవిష్కరించారు. నాయకులు మేడే విశిష్టతను వివరించారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో తుమకుంట కార్మిక సంఘం అధ్యక్షులు రవి కుమార్, కార్మిక నాయకులు పి.బాబు, దేవరాజు, మూర్తి చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు పోరాడుదాం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాభూమి, అనంతపురము

మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం గ్రామంలో వాడవాడలా ఎర్రజెండా ఎగురవేశారు. అనంతపురం నగరంలో కృష్ణ కళామందిరం నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించి అనంతరం లలిత కళా పరిషత్ లో జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ లు మాట్లాడారు. 1886లో చికాగో నగరంలో 8 గంటల పని సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురేగిన కార్మికులు పెట్టు బడిదారులు ముష్కరుల తుపాకీ గుళ్ళకి గుండె చూపిన దిరులు. ఏరులై పారిన రక్తం నుండి ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండా, ఆనాటి స్ఫూర్తితో అమరుల త్యాగంతో ఆనాడు సాధించుకున్న హక్కుల రక్షణ కోసం ఈనాడు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ అన్నారు. కార్మికులంతా బానిసలై యంత్రాలలో యంత్రాలై యంత్రాలకు కందనీ ఆవిరై




చితికిపోయిన కార్మికులు నేడు కూడా వారే రోజుకు 12 గంటలు పనిచేయాలని ప్రభుత్వం చట్టం చేయడం దారుణమని అన్నారు. 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎర్రజెండా ఏ శక్తి ఆపలేదని అన్నారు. కార్మికులతో రోజుకు 16 నుంచి 20 గంటలు పనిచేయించే వాళ్ళని అన్నారు. 1886లో చికాగో కార్మికులు తమ విలువైన నెత్తురును పారించి 8 గంటల పని దినాల హక్కులను సాధించాలని 137 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కులు నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాల వలన నిత్యం కార్మిక చట్టాలు ఉల్లంఘనలకు గురై పబ్లిక్, ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారుఈ కార్యక్రమం సిఐటియు నాయకులు వెంకట్ నారాయణ, ముత్తుజ, శ్రీనివాసులు, సిపిఎం నగర్ కార్యదర్శి రాంరెడ్డి అజామ్, ఎర్రి స్వామి, తిరుమలేష్ లక్ష్మీ నరసమ్మ, సుధాకర్, మసూద్, లతీఫ్, హాజీవలి, ఆది, తదితరులుపాల్గొన్నారు.

## చింతరాజుపల్లి జాతరలో టిడిపి నాయకులను ఆప్యాయంగా పలకరించిన మాజీ ఎమ్మెల్యే మేడా

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం చింత రాజు పల్లి లో గురువారం జరిగిన జాతరలో రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మండల టిడిపి నాయకులను ఆప్యాయంగా అందరిని పేరుపేరునా పలకరించి కరచాలనం చేయడం విశేషంగా ఆకట్టుకుంది. మండల టిడిపి సీనియర్ నాయకుడు చింతరాజపల్లి సర్పంచ్ కుమారుడైన బొడ్డె పెద్ద వెంకటరమణ ఆహ్వానం మేరకు జాతరకు పలువురు మండల టిడిపి నాయకులు హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా గతంలో తనకు టిడిపి నాయకులతో ఉన్న సత్సంబంధాల తో మాజీ ఎమ్మెల్యే మేడా నేడు జరిగిన జాతర కు వచ్చిన ప్రతి నాయకుడిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించడం ముఖ్యంగా మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ రా వెంకట నరసయ్య తో ఆప్యాయంగా కరచాలనం చేసి యోగ క్షేమాలను అడగడం విశేషంగా ఆకట్టుకుంది. అలాగే ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం బివి రమణ, చిన్న కొత్తపల్లి దేశం నాయకులు కట్ట సుబ్బరాయుడు పల్కూరి భాస్కర్, ఎంపీటీసీ ప్రతినిధులు, నల్లగొండ సుబ్బారెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, గంగుల చెరువు చైర్మన కట్ట వెంకటరమణ, గంగ పేరూరు కృష్ణారెడ్డి, మామిడి రామకృష్ణయ్య, బిల్లా లక్ష్మి నరసయ్య ,మాధవరం కన్నా, బీసీ నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగ పేరూరు ,రాజు గుడి పల్లె, ఎంపిటిసిల ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాగా టిడిపిలో ఎప్పుడు చేరుతారు అంటూ ఓ నాయకుడు ప్రశ్నించగా సమాధానం దాటవేసి నవ్వుతూ మేడ మల్లికార్జున్ రెడ్డి వెళ్లడం విశేషం. మేడా వర్గముగా చెబుతున్నా పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు, దాడులా?




ప్రజాభూమి పోరుమామిళ్ల:

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు , ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని ప్రభుత్వాలను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డిని హౌస్ అరెస్టు చేసి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్యా అని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఆక్షేపించారు. 10 సంవత్సరాల. క్రితం రాష్ట్రంలో టిడిపి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి అమరావతిని ఢిల్లీని తలదన్నె రాజధానిలా నిర్మిస్తామని మట్టి, నీరు తీసుకువచ్చి శంకుస్థాపన చేసి మరలా పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు హంగు ఆర్భాటాలు చేస్తూ అదే పాట పాడడం హాస్యాస్పదంగా ఉందని, ఈ అంశాన్ని ప్రశ్నించినందుకు అరెస్టులు చేస్తారా ! అని ఆయన దుయ్యబట్టారు. గత కొన్ని రోజుల క్రితం కాశ్మీర్ రాష్ట్రం, పేహెల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని, భద్రత కట్టుదిట్టంగా లేనందునే దాడి జరిగిందని,అంతటి సమస్యాత్మక ప్రాంతమైనటువంటి కాశ్మీర్ లో భద్రత ఎందుకు తక్కువగా ఉందని, ప్రశ్నిస్తూ? భారతీయ ఐక్యతను విభజించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి ప్రశ్నలు అడిగినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేయడం హేయమైన చర్యా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా, ఆంధ్ర రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తున్నటువంటి ప్రధాని మోడీ వెంటనే తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన హామీలను, నెరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోని, ఆంధ్ర రాష్ట్రానికి సంజీవని లాంటి "ప్రత్యేక హోదా" ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## బ్రహ్మసాగర్ లో స్నానం చేస్తూ ప్రమాదవ శాత్తు నీటిలో జారీ పడి వ్యక్తి మృతి మృతి చెందిన వ్యక్తి తమిళనాడు హెూసూర్ వాసి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండలం లోని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ లో ప్రమాదవశాత్తు తమిళనాడు రాష్ట్రం హెూసూర్ కు చెందిన వ్యక్తి నీటిలో పడి మృతి చెందినట్లు ఎస్ ఐ చంద్ర శేఖర్ తెలిపారు. సమాచారం అందిన వెంటనే గజ ఈత గాళ్ళను పిలిపించి చనిపోయిన వ్యక్తిని వారి సహాయం తో బయటకి తెగలిగామణి తెలిపారు.వివరాల్లోకి వెళితే కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం తమిళనాడు రాష్ట్రం కి చెందిన గోపాల్ వయసు 55 సంవత్సరాలు ... బ్రహ్మంగారి దర్శనానికి వచ్చి సమీపంలో ఉన్న తెలుగు గంగ రిజర్వాయర్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి స్నానం చేస్తూ ఉండగా కాలుజారి రిజర్వాయర్లో పడి చూస్తూ ఉండగానే నీటిలో మునిగి పోయాడని బంధువులు,కుటుంబ తెలిపారు.

## రాష్ట్ర హజ్ కమిటీ నెంబర్ ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సింహాద్రిపురం మండల టీడీపీ మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ , నజీర్ సాబ్ లురాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్ని కైన షేక్. మహబూబ్ భాషా ను గురువారం దుశ్శాలవాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మన రాయలసీమ నుండి పులివెందుల తెలుగుదేశంలో ఎన్నో సంవత్సరాలు గా పార్టీకి సేవలందిస్తున్న మహబూబ్ భాషా కు రాష్ట్ర హజ్ కమిటీ లో పదవి ఇవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో వెల్డింగ్ భాషా,వెల్డింగ్ జాఫర్, మాబాషా,షేక్షావల్లి, మాబు షరీఫ్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రజా దర్బార్ లో టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజా సమస్యల పరిష్కా ధ్యేయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరి కొంతమంది వారి సమస్యనుఅర్జీల రూపంలో ఆయనకు అందజేశారు. కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు.మరి కొంతమంది సమస్యలను తప్పకుం డా సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. తొందరలో ఉచిత బస్సు ప్రయా ణం, తల్లికి వందనం లాంటి పథకాలు నెరవేర్చేం దుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో ఐదు సెంటర్లలో ఘనంగా మేడే ఉత్సవాలు ఏఐటీయూ

**కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు రద్దుచేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి ఏఐటీయూసీ**

ప్రజాభూమి పోరుమామిళ్ల:

సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ , ఎస్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణారెడ్డిలు కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులకు వివరించారు గురువారం139 మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం... కార్మికుల హక్కుల కాలరాసే 4 లేబర్ కోడ్స్ చట్టాలను వ్యతిరేకిస్తాం... అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని..కోరారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల




జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు అనంతరం కార్మికులందరూ కలిసి భోజనం ఏర్పాటు చేసుకుని మిఠాయిలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, చేతి వృత్తి సంఘం నాయకులు కేశవ, సిపిఐ కార్యవర్గ సభ్యులు జాకోబ్, సునీల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, అధ్యక్షులు పీరయ్య , మండల సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, శ్రీను, ఎస్ టి యు నాయకులు బాలరాజు, సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఆటో యూనియన్ నరసింహులు, చంద్ర,, పిచ్చయ్య, మధ్యాహ్న భోజనం రేణుకమ్మ, పంచాయతీ వర్కర్లు నాగేష్, ఆందోని, బాలయ్య, గురయ్యా, మహిళా సంఘం విశ్వాసము, బాలమ్మ, భవన నిర్మాణం శ్రీనివాసులు, బాల గురయ్యా, సివిల్ సప్లై హమాలీస్, బజారు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## 139 వ మే డే జయప్రదం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లలోని మైదుకూరు రోడ్డు లోని ఎమ్మార్వో ఆఫీసు వెనుక భాగాన, కరెంట్ ఆఫీసు నందు ,గవర్నమెంట్ హాస్పిటల్ ముందు , లారీ బ్రోకర్ ఆఫీస్ ముందు, బద్వేల్ రోడ్డు ఆటో స్టాండ్ ముందు జిబి నగర్ కాలనీ నందు రెండు సాట్ల సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ 139వ "మేడే" పండగ కార్మికులు ఆనంద ఉత్సవాలుగా ప్రతి చోట జరుపుకోవడం జరిగింది కార్మికులు తమ 8 గంటల పనిదినాలు కోసం చికాగో నగరంలో పెద్ద ఎత్తున పోరాటంలోకి వచ్చి లక్షలాదిమంది వీరమరణం పొంది పెట్టుబడుదారులను యజమానులను ప్రభుత్వాలను గడిగడాలంచి వీరమరణ ముతో సాధించిన ఎనిమిది గంటల పని దినాలే ఈ మేడే అనే వారన్నారు మేడే అంటే కార్మికుల పండగని వారన్నారు కార్మికుల పక్షాన ప్రభుత్వాలు అవలంబిస్తున్న



తీరు చూస్తే దుర్మార్గంగా ఉన్నాయని ఈ మధ్యకాలంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొని వచ్చి రైతులను ఇటు కార్మికులను నడ్డి వంచి వాళ్ల జీవనం పైన ఉక్కు పాదం మోపడం దుర్మార్గమన్నారు ఎన్నో ఏండ్లగా బ్రిటిష్ కాలం నుండి ఎన్నో ఏళ్లగా వచ్చినటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి నాలుగు నల్ల చట్టాలుగా చేసి ప్రజలను రైతులను కార్మికులను అందరినీ భయభ్రాంతులను చేస్తున్నటువంటి బిజెపి ప్రయత్నం వెంటనే గద్దె దిగిపోవాలని వారన్నారు కార్మికులు ఎంతో గొప్పగా తెలివితేటలు ఉపయోగించి తమ జీవితాలను లెక్కచేయకుండా పోరాటాలు సాధించి వీరమరణం పొంది 84 సంపాదించుకున్న కార్మికులకు రెడ్ సెల్యూట్ అని వారన్నారు సంపాదన లక్ష్యంగా జీవనం చేసు కుంటూ బ్రతుకుతున్నటువంటి అమాయకుల పైన ఈరోజు ప్రభుత్వాలు అన్యాయంగా కేసులు పెడతా మన్నారు అవి తప్పు అని తిరగబడితే వారిపై కేసులు పెట్టి భయాందోళన గురి చేయడం జరుగుతుందన్నారు ఇలాంటి జరగకుండా ప్రభుత్వాలు పాలకవర్గాలు కార్మిక వైపు నిలబడాలని వారు అన్నారుఇప్పటికైన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసే వేగం సిఐటియు నాయకులు మేరి ఓబులమ్మ బీబీ రవి ప్రసాదు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ కార్యదర్శి మహబూవలి విద్యుత్తు కార్మికులు ఈశ్వరు హుస్సేను శ్రీనివాసులు లారీ వర్కర్స్ జిలాని, భాష, భీమా, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ నాగేంద్ర వసంత చిలకమ్మా ధనుంజయ సాయి ఆటో డ్రైవర్ల సంఘం గురయ్యా భాష తిరుపతి విద్యుత్ రెగ్యులర్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ రెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ నాయబ్ రాజా సురేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గంటున్నారు.

## ఘనంగా ఓతూరు రసూల్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ జన్మ దిన సందర్భంగా గురువారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, లు హాజరై జన్మదిన కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసూల్ ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రసూల్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసే మంచి నాయకుడు అన్నారు. కష్టపడి పనిచేసే వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అంతకుముందుగా రసూల్ ను దుశ్శాలవాతో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా 200 మందికి మాంసాహారంతో కూడిన అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, కో ఆప్షన్ ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, జస్వంత్ రెడ్డి( నాని) శేఖర్ నాయుడు, సంపత్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.ఈ రమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని ముస్లిం మైనార్టీ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా, టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి, లు అన్నారు. గురువారం పట్టణంలోని పార్లపల్లి రోడ్డు సమీపం లో ఉన్న రాచమల్లు ఫంక్షన్ హాల్ లో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చప్పిడి రమణా రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాట్లాడు తూ రమణారెడ్డి తన పనిని నిబద్ధతగా పని చేసేవాడని, స్నేహభావంతో మెలిగి అందరి మన్నన లను పొందారన్నారు. ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని,పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాక్షించారు. అనంతరం రమణారెడ్డి కుటుంబ సభ్యులను దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామునే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి, ఎన్ సుబ్బారెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయమే ప్రతినెల ఒకటవ తారీఖు న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను లబ్ధిదారు లకు అందజేయడం జరుగుతుందని ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి అన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ వెంకటసుబ్బారెడ్డి , ఖాదర్ భాషా, మరియు సచివాలయ సిబ్బంది,ముఖ్య నాయకులు యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

## డి.ఈ రమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో వైసిపి నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో పార్నపల్లె రోడ్ లో రాచమల్లు ఫంక్షన్ హాల్ లో గురువారం పులివెందుల హౌసింగ్ డి.ఈ రమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డి ఈ రమణారెడ్డి ప్రత్యేక ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి,కౌన్సిలర్ కోడి రమణ లు డి ఈ రమణారెడ్డిని దుశ్శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవీ విరమణ సహజమేనని,పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాల ని వైయస్ మనోహర్ రెడ్డి ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు.చిన్నాయపల్లి తెలుగంగ ఎడమ కాలువలో కుళ్లిన మృతదేహం కనిపించిందిని స్థానికులు తెలపగా గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తమ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.శరీర భాగాలు చెల్లాచెదురుగా పడివున్నాయి పూర్తిగా పరిశీలించగా చెట్టుకు చీరతో ఉరి వేసుకొని లేదా ఉరివేసి అట్లుగా గుర్తించారు. మృతదేహం ఆనవాలను బట్టి 20 రోజులు పైగా మృతి





చెందినట్లు అనిపిస్తుందన్నారు. హత్య, ఆత్మహత్య అనే కోణంలో విచారిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శవాన్ని అడవి జంతువులు లాక్కొని కింద పడవేసినవి, శవం పై ఎర్రని రంగు షర్టు, గల్ల లుంగి ఉన్నాయి. వీటిని గుర్తుపట్టిన వారు ఎవరైనా ఉంటే పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ 9121100631, పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ 9121100630 కు ఫోన్ చేయగలరు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబులు రమణారెడ్డి, ఓబుళయ్య, రవి తేజ, రాజశేఖర్ పాల్గొన్నారు.

## వాసవి కుటుంబ సురక్ష పధకం 106900=000 చెక్ పంపిణీ చేసిన జిల్లా గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్.



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వాసవి కుటుంబ సురక్ష పధకం చెక్ పంపిణి కార్యక్రమం. రీజియన్-3 పరిధిలో పొదిలి వాసవి వనిత క్లబ్ సభ్యులు యాదల రత్నంమరణించడం జరిగినది. వారి వారసులు యాదల వెంకట సుబ్బారావు గా పేర్లు మీద 106900=00 రూపాయల చెక్ వారికి అందజేయడం జరిగినది. వాసవి క్లబ్ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన ఈ వాసవి కుటుంబ పథకం ద్వారా మా కుటుంబానికిఎంతోచేయూతనిచ్చినది అని కుటుంబ సభ్యులు చాలా సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వాసవియన్స్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి కిరణ్ కుమార్, డిస్టిక్ వైస్ గవర్నర్ సోమిశెట్టి చిరంజీవి ఐ ఈ సి ఆఫీసర్ మాగులూరి రామసుధాకర్ , రీజియన్ ఛైర్పర్సన్ గాధంశెట్టి నరసింహారావు గ,మరియు వాసవి క్లబ్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉగ్రవాద దుశ్చర్యలకు నిరసనగాబిసి భవన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం జమ్మూ కశ్మీర్ లోని పహాల్గాం లో పర్యాటకుల పై ఇటివల ఉగ్రవాదుల జరిపిన దుశ్చర్యలను ఖండిస్తూ బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో హిందూ ,ముస్లిం, క్రిష్టియన్ సోదరులతో బుధవారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగిందిఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్ఛిన్నం చేసేందుకే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరిపి హత్య చేయడం అమానుషమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్ర ముకలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బిసి భవన్ నుండి బయలు దేరిన కొవ్వొత్తుల ర్యాలీ పాత బస్టాండ్ లోని గాంధీ పార్క్ వద్దకు చేరుకున్న అనంతరంపహల్గమ్ ఘటనలో మృతి చెందిన 26 మంది అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ,నియోజక వర్గ బీజేపీఇన్చార్జిపీవీకృష్ణారావు,ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్కే నజీర్ అహ్మద్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు జోబు దానం,రాజ్ కుమార్,కార్మిక నాయకులు షాబుద్దిన్, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఇ.రంగస్వామి గౌడ్, ఆర్ టి సి యూనియన్ నాయకులు చేతుల శ్రీనివాసులు, నాయక్, మెట్ల చెంచయ్య యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు అల్లం శ్రీనివాస్,టి పి వెంకటేశ్వర్లు రంగనాయకులు,లక్ష్మీ నారాయణ బత్తుల పెద్ద అల్లూరయ్యతో పాటు పలువురు పాస్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీ జహీర్ ను సన్మానించిన జర్నలిస్టులు

### కక్షిదారులకు,బార్ అసోసియేషన్ కు విలువైన సేవలు అందించాలి ఎం ఎన్ రెడ్డి

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ లో ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ సీనియర్ న్యాయవాది సయ్యద్ అలీ జహీర్ ను వివిధ పత్రికల ప్రతినిధులు గురువారం న ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి దుష్యాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో సయ్యద్ ఆలీ జహీర్ కు గల అపారమైన అనుభవంతో కక్షి దారులకు,బార్ అసోసియేషన్ కు విలువైన సేవలందించి అధ్యక్ష పదవికి వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ డి ఆర్ డి యు సి సి మెంబర్,షణ్ముఖ వెలుగు ప్రతినిధి ఎమ్ ఎన్ రెడ్డి,ఏ జె న్యూస్ ప్రతినిదులు అన్వర్ హుస్సేన్,బాలకృష్ణ,అక్షర శకం పత్రిక ప్రతినిధి దుర్గ,రసూల్ తదితరులు పాల్గొన్నారు

## భారత ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి

### కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రధాని నరేంద్ర మోడీ రెండవ తేదీన అమరావతిరాజధాని పునర్ని ర్మాణ కార్యక్రమానికి విచ్చేయు చున్న సందర్భంగా ప్రతి నాయకుడు,కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సిగ్గేం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మార్కాపురం బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం నుండి వెహికల్స్ అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఐక్యతను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ,జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని,పివికృష్ణారావు పట్టణ అధ్యక్షుడు,ఆంజనేయులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఎస్సై శివప్రసాద్ ఘన సన్మానం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై శివప్రసాద్ బదిలీపై బ్రహ్మంగారిమఠం వెళ్తున్న నేపథ్యంలో. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది ఆయన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. 9 నెలలుగా ఈ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి, న్యాయం కల్పించడంలో ముందుండిన ఎస్సై శివ ప్రసాద్ సేవలను ప్రతి ఒక్కరు ప్రశంసించారు. నేరాల నివారణలో, యువతను చట్టబద్ధ మార్గంలో నడిపించడంలో ఆయన పాత్ర విశేషమని పలువురు స్థానిక ప్రముఖులు కొనియాడారు ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్టేట్ టెంపుల్ అయినటువంటి ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో అలుపెరుగని కృషి చేశారని ఒంటిమిట్ట మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎటువంటి అవాసమే ఆ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండ్రాతి మహేశ్వరయ్య, లక్ష్మీనారాయణ,షేక్ ముస్తఫా, గోపి, రవికుమార్, వ్యాపార సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ, "ఈ ప్రాంత ప్రజల ఆదరణను మరిచిపోలేను. ఎప్పటికీ మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటాను" అని భావోద్వేగంగా తెలిపారు.

## మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం: బ్రహ్మంగారి మఠం లో జెండాలను ఎగరవేసిన సిఐటియు నేతలు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల సెంటర్ నందు మే డే సందర్భంగా సిఐటీయు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని సిఐటియు సీనియర్ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు బ్రహ్మంగారి మఠం మండలం లో ఎర్ర జండా సీఐటీయూ జెండాను మఠం ఐదు రోడ్ల కూడలిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గండి గురయ్య ఆవిష్కరించారు. మరియు సుందరయ్య కాలనీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, పంచాయతీ కార్మికులు, అమాలీ వర్కర్స్ యూనియన్, వై.జి.ఆర్ కాలనీలలో సిఐటియూ యూనియన్ నాయకులు గండి సునీల్ కుమార్, ప్రసాద్, భాస్కర్, రవి లు జండాలను మేడే సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సింది పోయి కార్మిక హక్కులను కాలరాసే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా వారు విమర్శించారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు, ప్రజలకు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అధిక భారాలు మోయలేక నిరంతరం ఇబ్బందులకు గురవతున్నారని అన్నారు. అనేక త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికవర్గ హక్కులను నిర్వీర్యం చేసే పద్ధతిలో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరోవైపు తక్కువ వేతనాలతో కార్మిక వర్గం కుటుంబం గడవడం చాలా కష్టంగా మారిందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు కార్మికవర్గానికి ఏమాత్రం సరిపోనందున కుటుంబంలో ఆహారధాన్యాల వినియోగం అవసరమైన మేరకు కాకుండా తక్కువ వినియోగం చేయాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. విద్యా వైద్య రంగాలను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తే కార్మిక వర్గం హాయిగా బతికే అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ వీటిని ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. మేడే స్ఫూర్తితో రానున్న కాలంలో బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, కార్మిక సంఘ నాయకులు గురుబ్రహ్మం, శ్రీనివాసులు, చిన్నప్ప, వెంకటసుబ్బయ్య, రాజమ్మ, గురయ్య, మునేయ్య, వెంకట రామి రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్, అరవింద్, ఆటో యూనియన్ నాయకులు బాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై కేంద్ర హోం మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు

ప్రజా భూమి, తిరుపతి



రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలనా లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గూర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించక పోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్లు అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాదరక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థలోని లోపాలు కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్థావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖ లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు. భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

## ఘంటసాల చిరస్మరణీయులు

ప్రజా భూమి,తిరుపతి



తన గానామృతంతో తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు అని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు.. ఘంటసాల పై అమితమైన అభిమానం కలిగిన అభిమానులు కళాకారులు ప్రతినెల 1వ తేదీన తిరుపతిలోని గంటసాల విగ్రహానికి నివాళులు అర్పిస్తుంటారు. అందులో భాగంగా గురువారం ఉదయం ఘంటసాల అభిమానులు రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహాన్ని నీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఘంటసాల అభిమాని చంద్రశేఖర్ ని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల తన మధురమైన గానంతో అనేక పాటలను పాడి తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పాటల రూపంలో ఎప్పటికీ బతికే ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాకారులు కొట్టే సుబ్రహ్మణ్యం, రాజశేఖర్ రెడ్డి, టీచర్ తిరుమలయ్య, విద్వాన్ కస్పా పద్మనాభన్ ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోలా హరినాథ్ పద్మనాభం, మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, ఆది, గురు స్వామి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే 'డే' వేడుకలుపలు చోట్ల కార్మిక జెండాలు ఆవిష్కరణ

### హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం ల ఆధ్వర్యం లో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండా లను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా. బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందే మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పని దినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. మరోవైపు లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, ఎయిర్ ఇండియా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఉక్కు పరిశ్రమ, పోర్టులు అలాగే 16 లక్షల మంది కార్మికులు కలిగి దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తున్న రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బూచి చూపుతూ ఆదాని, అంబానీ లకు కారు చౌకగా అప్పజెప్పేందుకు తహతహలాడుతుందని నాసరయ్య .విమర్శించారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్ కె .కాసిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు. పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న,పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి, పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మీద బురద చల్లే మాటలు మాట్లాడడం మానుకోవాలి

### అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై నిందలు

### మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం మీద బురద చల్లే రాజకీయాలు మానుకోవాలని, అసమ ర్థతను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ఈదురుగాలి,వానలకు అరటి చెట్లు నేలకొరిగి రైతులకు అపార నష్టం వాటిల్లందున్నారు. అప్పట్లో జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మతోపాటు తాము కూడా పంటలను పరిశీలించామని, దెబ్బ తిన్న ప్రతి అరటి రైతును ఆదుకుంటామని కూటమి ప్రభుత్వం హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నా రు. హెక్టార్ కి 35 వేలు రూపాయిలు ఇస్తామని, అదనంగా అరటి మొక్కలు తిరిగి నాటుకునేందుకు అరటి మొక్కలు కూడా ప్రభుత్వం ఇవ్వడం జరుగు తుందన్నారు. అధికారులు కూడా దెబ్బ అరటి రైతుల వివరాలను సేకరిస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడడం విడ్డురంగా ఉందని, గతంలో ధరల స్థిరీకరణ అని గొప్పలు చెప్పుకున్నారు. గత ఐదు ఏళ్లలలో ప్రకృతి వైపరీత్యా లు రాలేదా అప్పుడు దెబ్బ తిన్న రైతులకు ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అలాగే వైకాపా హయాంలో అరటి రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అరటికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే పులివెందులను మోడల్ సిటీగా చేస్తామని చెప్పి గత ఐదు ఏళ్ళు విచ్చలవిడిగా దోచుకున్నారు తప్ప రైతులకు ఉపయోగపడే కోల్డ్ స్టోరేజ్ పనుల మీద దృష్టి పెట్టలేదన్నారు. పులివెందుల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే హోదాలో జగన్ వస్తే సీఎం చంద్ర బాబు అపాయింట్మెంట్ ఇప్పిస్తాను,పెండింగ్ సమ స్యల పరిష్కారం కోసం కృషి చేద్దాం అంటే ముందుకు రాలేదని ఇంకా మీకు చిత్తశుద్ధి ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. అలాగే వైకాపా ప్రభుత్వంలో మద్యపానం నిషేధం చేయలేదని, లిక్కర్ స్కాం బాగా చేశారని, అందుకే లిక్కర్ స్కాంమీద ఇప్పటి కే సీఐడీ విచారణ చేపట్టి రాజ్ కసిరెడ్డి, చాణిక్య రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి లాంటి వారిని అరెస్టు కూడా చేయడం జరిగిందన్నారు. త్వరలోనే లిక్కర్ స్కాములో మరిన్ని అరెస్టులుజరుగుతాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంపై బురద చల్లకుం డా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని బీటెక్ రవి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల తెలుగుదేశం నాయకులు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677